నల్గొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 3, జూలై 2023 16 పేజీలు





# గురుపౌర్ణమి వేడుకలకు ముస్తాబైన ఆలయాలు

- వేద వ్యాసుడు జన్మించిన రోజు
- నేటి సమాజంలో గురువుల పాత్ర ఎనలేనిది
- గురువు పరబ్రహ్మ స్వరూపుడు

ప్రభాతవార్త, సూర్యాపేట : నేటి సమాజంలో తల్లిదండ్రుల తరువాత స్థానం గురువులకే ఉంది. ప్రతి ఒక్కరి విజయం లక్ష్యాల సాధన వెనుక గురువుల పాత్ర ఎనలేనిది. గురువుల ప్రోత్సాహం వారి విద్యాభోదనలు, సూచనలు, సలహాల ఫలితంగా ఎంతో మంది ఉన్నత స్థాయికి చేరుకున్న విషయం చరిత్రను తెలుసుకుంటే అర్ధమవుతుంది. విద్యార్థుల్లో జ్ఞాన జ్యోతులను వెలిగించి



# సమస్యల వలయంలో సర్కారు బడులు



- పూర్తికాని మన ఊరు-మన బడి పనులు
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు
- పాఠశాలల్లో రాగిజావ జాడలేదు



వేములపల్లి, జులై 2 ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు-మన బడి కార్యక్రమంలో చేపట్టిన మరమ్మత్తుల పనులు సకాలంల పూర్తికాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. తరగతి గదులు లేకపోవడంతో వరండాల్లోనే విద్యను అభ్యసించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా ఆర్భాటాలకు పోయి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పోషకాహారం అందించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన రాగి జావ ఇప్పటికీ పాఠశాలలకు చేరలేదు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ 21 విద్యా దినోత్సవం రోజున మన ఊరు-మన బడి కింద ఎంపికైన పాఠశాలల్లో మిర్యాలగూడ ఎంఎల్ఎ నల్లమోతు భాస్కర్‌రావు అట్టహాసంగా ప్రారంభించగా ఆ ఒక్కరోజుమాత్రమే ఆర్భాటంగా రాగిజావ పంపిణీ

2లో...

# వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు



- పేదలకు వరం తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్
- 134 వైద్య పరీక్షలు ఉచితం

మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

16లో...

## అర్హులైన లబ్దిదారుల స్థలాల క్రమబద్దీకరణ

# పారదర్శకంగా చేపట్టాలి: జిల్లా కలెక్టర్



16లో...

## డోర్నకల్..మిర్యాలగూడకు

# కొత్త రైలు మార్గం



2లో...

రైలు నిలుపుదలకు ప్రత్యేక చొరవ

- మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌ను సందర్శించిన ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

## గురుపౌర్ణమి వేడుకలకు ముస్తాబైన ఆలయాలు

మొదటి పేజీ తరువాయి

అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని పెంపొందించేది గురువు. గురువు అంటే పరబ్రహ్మ స్వరూపుడని జ్యోతిష్య శాస్త్రం పేర్కొంటుంది. గురు అనే రెండు అక్షరాలకు అర్థం కూడా ఉంది. గు అంటే అజ్ఞానం రు అంటే నిరోధించడం, తొలగించడమని అర్థం. గురుపౌర్ణమి రోజు గురువులకు కానుకలు, బహుమతులు సమర్పించి ఆశీర్వాదం తీసుకుంటారు. విద్యార్థుల జీవితానికి మార్గనిర్దేశకుడు అయిన గురువులకు సమాజంలో అగ్రస్థానం ఉన్నందున వారి ఆశీర్వాదాలు తీసుకోవడం సర్వసాధారణం. మానవ జాతికి ఆధ్యాత్మిక వారసత్వాన్ని అందించిన వేదవ్యాసుడు మానవాళికంతటికీ గురువుగా భావిస్తారు. అందుకే ఆయన జన్మించిన రోజును గురుపౌర్ణమిగా జరుపుకుంటారు. ఈ మేరకు శ్రీ షిర్డి సాయిబాబా మందిరాలు నేడు నిర్వహించనున్న గురుపౌర్ణమి వేడుకలకు ముస్తాబయ్యాయి. సాయి మందిరాలను విద్యుత్ దీపాలతో ఆకర్షణీయంగా అలంకరించారు. ఆలయ కమిటీ సభ్యులు గురుపౌర్ణమి వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. గురుపౌర్ణమిని వ్యాసపౌర్ణమి అని కూడా అంటారు. హిందువులు ప్రతి సంవత్సరం ఆషాఢ శుద్ధ పౌర్ణమి రోజున ఈ వేడుకలను జరుపుకుంటారు. ఎంతో మంది ఉపవాస దీక్షలను ఆచరిస్తారు. సూర్యోదయాన ఉపవాసాలను ప్రారంభించి చంద్రోదయ సమయానికి ఉపవాసాన్ని ముగిస్తారు. చంద్రుడిని చూసిన అనంతరం పూజలు ముగించి ఆహారాన్ని స్వీకరిస్తారు. హిందూ మతంలో గురువును భగవంతునికి, భక్తునికి మధ్య అనుసంధాన కర్తగా భావిస్తారు. వేదవ్యాసుని పూర్వ నామం కృష్ణ ద్వైపాయనుడు. వేదకాలపు సంస్కృతినంతా నాలుగు వేదాల్లో ఆయన సంకలనం చేయడంతో వేదవ్యాసుడిగా పిలవడం ప్రారంభించారు. మహాభారతాన్ని కూడా వేదవ్యాసుడు రాసిన సంగతి అందరికీ తెలిసిందే. గురుపౌర్ణమిని పురస్కరించుకుని ఆలయాల్లో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు సత్యనారాయణస్వామి వ్రతాలను కూడా చేసుకుంటారు. గురుపౌర్ణమి రోజు గురువులకు ప్రత్యేక పూజలు చేస్తే కష్టాల నుండి విముక్తి లభించడంతో పాటు అన్ని రంగాల్లో విజయాన్ని సాధించవచ్చని ప్రతి ఒక్కరి విశ్వాసం. వేదాలను నాలుగు భాగాలుగా విభజించి వేదవాంజ్మయాలను సామాన్యుడి చెంతకు చేరేలా చేయడంలో వ్యాసుడు చేసిన కృషి మరువలేనిది. పంచమ వేదంగా పిలవబడే మహా భారతాన్ని మనకందించిన వ్యాసుడు పుట్టిన రోజును గురుపూర్ణిమ, వ్యాసపూర్ణిమగా పాటిస్తున్నారు. ఈ రోజున దానధర్మాలు చేస్తారు. జపాలు, హోమాలు నిర్వహించి గురు బలాన్ని పెంచుకుని ఆయన అనుగ్రహాన్ని పొందుతారు. గురువును ఆరాధిస్తే ఆనందం, ఆదాయం వస్తుంది. చదువుకునే విద్యార్థులు శ్రీ హయగ్రీవాయనమః జపం చేసుకుంటే ఫలితాలు వస్తాయి. గురుపౌర్ణమి రోజే వేదాన్ని బ్రహ్మదేవుడు తన కుమారుడైన వశిష్ట మహర్షికి ఆయన తన కుమారుడైన శక్తి మహర్షికి ఉపదేశం చేశాడు. శక్తి మహర్షి తన కుమారుడైన పరాశర మహర్షికి ఆయన తన కుమారుడైన వ్యాస మహర్షికి ఉపదేశించాడు. ఈ రోజున ప్రతి ఒక్కరు నూతన వస్త్రాలను ధరిస్తారు. తెలుగు రాష్ట్రాల్లోని షిర్డి సాయిబాబా దేవాలయాల్లో మూడు రోజుల పాటు గురుపౌర్ణమి వేడుకలను నిర్వహిస్తారు. ద్వైత, అద్వైత, విశిష్ట అద్వైత గ్రంథాలను అందించినటువంటి గురువులను పూజించాలి. శ్రీ కృష్ణుడు గీతోపదేశం ద్వారా జగద్గురువు అయితే శక్తివంతమైన సంస్కృతిని, దానికవసరమైన విశాలమైన వాంజ్మయాన్ని వ్యాసుడు లోకానికే గురువు. షిర్డి సాయిబాబా మందిరాల్లో ప్రతి ఏటా గురుపౌర్ణమి వేడుకలను అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. అభిషేకాలు, ప్రత్యేక పూజల్లో పాల్గొని భగవంతుడి కృపకు పాత్రులవుతారు. కోరిన కోరికలు తీరాలని షిర్డి సాయిబాబాను ప్రార్థిస్తారు. సంపూర్ణ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని వేడుకుంటారు. ఈ వేడుకల నిర్వహణకు ఆలయాలను ముస్తాబు చేసి ఏర్పాట్లు పూర్తిగావించారు.

## బిఎల్ఆర్ అధ్వర్యంలో..

## భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

మిర్యాలగూడ క్రైం, జూలై 2 ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ఖమ్మంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ జనగర్జన సభకు మిర్యాలగూడ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకుడు,మిర్యాలగూడ మున్సిపల్‌ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అధ్వర్యంలో భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు. సుమారు 100 కార్లు, 20 బస్సుల్లో 20వేల మంది కార్యకర్తలు, నాయ కులు భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి చిలు కూరి బాలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, ఎంపిపిలు, జడ్ పిటిసిలు, సర్పంచులు, కౌన్సిలర్లు, క్యాంపస్ యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

## కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన దైద రవీందర్

నకిరేకల్, జూలై 02 ప్రభాతవార్త :



నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లిరెడ్డి రంగారెడ్డి చేతికి ప్రమాదవశాత్తు ప్యాక్చర్ కావడంతో చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆదివారం కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, నాయకులు కంపసాటి శ్రీనివాస్, యూసుఫ్, అబ్దుల్ మజీద్, వంటెపాక సతీష్, పందిరి సతీష్ తదితరులు ఉన్నారు.

# సమస్యల వలయంలో సర్కారు బడులు

మొదటి పేజీ తరువాయి

చేశారు. ఆతర్వాత నుంచి ప్రతిరోజు ఇవ్వాల్సిన రాగిజావను ఇవ్వడం లేదు. జులై మొదటి వారం నుంచి అన్ని పాఠశాలల్లో రాగిజావ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ, ఏ ఒక్క పాఠశాలకు రాగిపిండి చేరలేదు. ప్రభుత్వం కేవలం మాటలుమాత్రమే చెప్పి చేతలు మాత్రం చేయడం లేదని మాటలు కోటలు దాటుతున్నాయి. కానీ, చేతలు మాత్రం కాలు కదప డాటడం లేదన్నట్లుగా ప్రభుత్వ పనితీరుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇదేకాకుండా మన ఊరు మన బడి కింద ఎంపికైన పాఠశాలల నిర్మాణాలు సైతం నాసిరకం పనులతో కేవలం పైపైన రంగులు, బండలు, తలుపులు, కిటికీలు మరమ్మత్తులు మాత్రమే చేసి పూర్తిగా పాఠశాల రూపురేఖలే మార్చినట్లుగా ప్రచారం చేస్తున్నారు. దీంతో పాటు మౌలిక వసతులు, పాఠాలను బోధించే ఉపాధ్యాయులు లేకపోతే వచ్చిన విద్యార్థులకు చదువు ఎవరు చెప్పాలని అనేటటువంటి ప్రశ్న ఉత్పన్నమవుతుంది. అరకొరగా పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు పాఠశాల ప్రారంభమై మూడు వారాలు గడిచినప్పటికీ విద్యార్థులకు ఇవ్వాల్సిన ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు సైతం పూర్తిగా విద్యార్థులకు చేరలేదు. పాఠ్యపుస్తకాలు లేనప్పుడు విద్యార్థులకు చదువు చెప్పడం ఎలా పాఠ్యపుస్తకాలు ఇవ్వలేక కొత్త కొత్త పథకాలకు శ్రీకారం చుట్టి విద్యార్థులను ఉపాధ్యాయులను అయోమయానికి గురిఅవుతున్నారు. వీటితోపాటు ఎఫ్ఎల్ఎన్ అనే కార్యక్రమాన్ని పోయిన సంవత్సరం ఏర్పాటుచేసి ఆయా పాఠశాలలకు ట్యాబులు ఇవ్వడం జరిగింది. ఆట్యాబులలో పాఠశాలలో ఉన్నటువంటి అన్ని విషయాలను ప్రతిరోజు ఎంటర్ చేయవలసినటువంటి ఆవశ్యకత ఉన్నప్పటికీ అసలే మూలిగే నక్కమీద తాటిపండు పడిన చందంగా ఉపాధ్యాయులు లేక ఇబ్బంది పడుతున్నటువంటి క్రమంలో ప్రధానోపాధ్యాయులు పూర్తిగా ఆన్‌లైన్ పనులకే సరిపోతున్నారు. ఏ ప్రభుత్వ పాఠశాలలను చూసినా స్కావెంజర్, స్వీపర్లు, అటెండర్లు 90శాతం ఖాళీలు ఉన్నాయి. ఇన్ని అవాంతరాల నడుమ ఉపాధ్యాయులు మనసును లగ్నం చేసి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతున్నా ప్రభుత్వం కల్పించాల్సినటువంటి మౌలిక వసతులు కల్పించకపోవడం అనేది శోచనీయమని ఉపాధ్యాయ సంఘ నాయకులు అంటున్నారు.



## పివైఎల్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

నకిరేకల్, జూలై 02 ప్రభాతవార్త :



ఈనెల 4,5 తేదీలలో ఇల్లందులో జరిగే పివైఎల్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పివైఎల్ రాష్ట్ర కమిటి సభ్యులు అంబటి చిరంజీవి పిలుపునిచ్చారు. నకిరేకల్‌లోని యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో ఆదివారం జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9ఏళ్ళు గడిచిన నేటికి నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో, ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిరుద్యోగులకు ఆత్మహత్యలే శరణమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.పివైఎల్ 8వ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఈ నెల 4న వివిధ కళారూపాలతో వేలాది మంది యువతి, యువకులతో మార్కెట్ యార్డ్ నుండి ప్రదర్శన ప్రారంభమై, కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ, అనంతరం బస్టాండ్ సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహిస్తామని, 5న వివిద జిల్లాల ప్రతినిధులతో ప్రతినిధుల సభను నిర్వహిస్తామన్నారు. ఈ సభలకు అన్ని వర్గాల ప్రజలు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా అధ్యక్షుడు మామిడోజు వెంకన్న, జిల్లా నాయకులు పిట్టల అనిల్, అంబటి నర్సయ్య, నాయకులు దేవరకొండ జగ్జీవన్, చరణ్, శివ, మహేష్, దనుష్, యాదగిరి తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు

మోత్కూరు ప్రభాతవార్త: తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాధరి కిశోర్ కుమార్ ఆదేశానుసారం మోత్కూరు మండల కేంద్రంలో అసంఘటిత రంగానికి చెందిన డ్రైవర్స్ కార్మికులతో సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ బీమా పథకాలపై బిఆర్ఎస్ నియోజకవర్గ బాధ్యులు గౌడి చర్ల సత్యనారాయణ గౌడ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రవాణా రంగంను నమ్ముకొని జీవిస్తున్న లక్షలాది మంది డ్రైవర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు 2015వ సంవత్సరంలో డ్రైవర్ ప్రమాద బీమా అనే సంక్షేమ పథకాన్ని పెట్టడం జరిగిందని, ఈ భీమా ద్వారా రోడ్డు ప్రమాదంలో ఎవరైనా డ్రైవర్ ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు రూ.5లక్షలను తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న తరుణంలో తుంగతుర్తి శాసనసభ్యుడుల డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ నియోజకవర్గంలో పనిచేస్తున్నటువంటి ట్రాన్స్పోర్ట్ డ్రైవర్ల అందరికీ ఈ ఇన్సూరెన్స్ మీద అవగాహన కల్పించి దశాదిశా నిర్దేశం చేసి వారిని చైతన్య పరుస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిన చాలా మంది డ్రైవర్ల కుటుంబ సభ్యులకు ఈ భీమాను అందించి వారికి ఆర్థిక చేయూతను అందించి ఆదుకున్నారని అన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని అసంఘటిత రంగంలో పనిచేస్తున్నటువంటి 16,436మంది డ్రైవర్లకు ఎమ్మెల్యే సహకారంతో ఇన్సూరెన్స్ అమౌంట్‌ను చెల్లించడం జరిగింది అన్నారు. అదేవిధంగా ఈ భీమా డ్రైవింగ్ లైసెన్స్ వాలిడిటీ, బ్యాడ్జి నెంబర్ ఉన్న ప్రతి డ్రైవర్‌ని కూడా వర్తిస్తుందని అన్నారు. మన కోసం ఆలోచించే మంచి మనసున్న గొప్ప నాయకుడు ఎమ్మెల్యే అని అన్నారు. ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్కరూ యూనియన్‌కు బలోపేతానికి పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్షులు సామ నరేందర్ గుప్తా, గౌరవఅధ్యక్షులు మనీరుద్దీన్, తండా శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి ఎండి.జానీ బాషా, పట్టన భవన నిర్మాణ అధ్యక్షులు బందెల శ్రీను, పోలేపాక రాజేష్, తొట్ల ఐలయ్య, ఖయ్యూం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి బలం

కోదాడ రూరల్, జూలై 2 ప్రభాతవార్త

బిఆర్ఎస్ సర్కారు చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గులాబీ తీర్థం పుచ్చుకుంటున్నారని, కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి బలమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మండల పరిధిలోని గుడిబండ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రజలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ప్రతి కార్యకర్త కుటుంబానికి బిఆర్ఎస్ అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు. బిఆర్ ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాలు, పట్టణాల



రూపురేఖలు మారిపోయాయన్నారు. ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతి వనం, వైకుంఠ దామం, డంపింగ్ యార్డు, రైతు వేదికలను ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. గ్రామపంచాయితీల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తుందన్నారు. గ్రామాల్లోనూ మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా పెన్షన్లు అందించడంతో పాటు దశాబ్దాల భూవివాదాలకు తెరదించి భూ యజ మానులకు హక్కులు కలి ్పంచే లక్ష్యంతో ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను రూపొందించి దన్నారు. నిరుపేదలకు కార్పోరేట్ వైద్యం అందించేందుకు ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసానిస్తుందన్నారు. కోదాడ నియోజకవర్గాన్ని అభివృద్ది పథంలో నడిపించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. రానున్న రోజుల్లో ఇతర పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలోకి వలసలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కవితరెడ్డి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు సలీం, మండల శాఖ అధ్యక్షుడు సలీం, అధ్యక్షురాలు గీత, నాయకులు శేషు, ఖాజా, సురేష్, గాంధీ, బుచ్చయ్య, భిక్షం, అంబేద్కర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయిలో కార్యకర్తలు పనిచేయాలి

నడిగూడెం, జూలై 2 ప్రభాతవార్త



మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో అల్పకాలిక విస్తారక్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయిలో కార్యకర్తలు సమర్థవంతంగా పనిచేస్తూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో పార్టీని బలోపేతం చేసి రాష్ట్రంలో అధికారంలోకి తీసుకు వచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లతీఫ్, బండారు రవి, కొల్లు శ్రీను, ఆకుల లక్ష్మ య్య, నాగయ్య పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక జీవితంతో మానసిక ప్రశాంతత

కోదాడ రూరల్, జూలై 2 ప్రభాతవార్త

ఆధ్యాత్మిక జీవితంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మండల పరిధిలోని నల్లబండ గూడెంలో శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో వ్యాస పూర్ణిమ సందర్భంగా లక్ష్మీ గణపతి, చండీ హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పూర్వకాలం నుండి కూడా ప్రజలు సుభిక్షంగా ఉండాలని యజ్ఞాలు, హోమాలు ఆచరించడం తెలంగాణ ప్రజల సంస్కృతిగా వస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి లోక కల్యాణం కోసం అనేక సార్లు యజ్ఞాలు, యాగాలు చేశారన్నారు. ఈ ఏడాది వర్షాలు కురిసి పాడి పంటలు కలగాలని శ్రీ షిర్డి సాయిబాబాను వేడుకున్నట్లు పేర్కొన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రజల మధ్య సోదర స్నేహపూర్వక సంబంధాలు పెంపొందు



తాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాన తరువాత సర్వమతాల ధర్మరక్షణకు పూర్తి సహాయ సహకాలు అందిస్తున్నారన్నారు. దేవాలయాలు ప్రజల సంస్కృతిక జీవన నాడులు అన్నారు. ఆలయాల్లో జరిగే వేడుకలతో ప్రజలు ఆనందోత్సాహాలతో పాటు భక్తి మార్గాలు పెరుగుతాయన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తమ వంతు సహకారాలు అన్ని వేళలా ఉంటాయన్నారు. పూర్ణాహుతి కార్యక్రమంతో యాగాన్ని పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దంప తులను ఘణంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింత కవితారెడ్డి, జడ్పీటీసి కృష్ణకుమారి శేషు, సొసైటీ చైర్మన్ రమేష్, ఎంపిటిసి క్రాంతికుమార్, ఆలయ చైర్మన్ నలపాటి నర్సింహారావు, మాజీ సర్పంచ్ రంగారావు, కోటేశ్వరరావు, గోపి, శ్రీను, పూర్ణచందర్‌రావు, ఆదినారాయణ, ముంద్రా నర్సింహారావు, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# మహాధర్నాను విజయవంతం చేయాలి

నడిగూడెం, జూలై 2 ప్రభాతవార్త

ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకై నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట నిర్వహించే మహాధర్నాలను విజయవంతం చేయాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న ప్రతి ఒక్కరికీ 125 గజాల స్థలం ఇవ్వాలని, ఇళ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ. 10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షలు ఆర్థిక సహాయం చేయాలని కోరారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వెంటనే పేదలకు ఇవ్వాలన్నారు. గృహలక్ష్మి పథకం నిబంధనలు మార్చి పేదలందరికీ వర్తించేలా చూడాలన్నారు. పెద్ద ఎత్తున నిర్వహించే మహాధర్నాలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

నడిగూడెం, జూలై 2 ప్రభాతవార్త



క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ధారుడ్యానికి తోడ్పడతాయని డాక్టర్ మల్లెబోయిన అంజియాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఎఖ్లాస్‌ఖాన్‌పేట తండాలో రాముినాయక్ యూత్ అధ్యక్షుడు రామ్‌లక్ష్మణ్ పుట్టిన రోజు సందర్భంగా నిర్వహించిన గ్రామీణ క్రీడలను ఆయన ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులు రాణించాలన్నారు. గ్రామీణ క్రీడా ప్రాంగణాల ఏర్పాటులో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు. క్రీడాకారులకు క్రికెట్ కిట్, టీ షర్టులను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీను, సురేష్, వీరన్న, పవన్, మల్సూరు, బిసి సంఘం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌నాయుడు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయ క్షేత్ర స్థాయి పర్యటన

మునగాల, జూలై 2 ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన సాయి గాయత్రి విద్యాలయ విద్యార్థులు తమ సృజనాత్మక శక్తిని సామాజిక పరిశీలనలో భాగంగా ఆదివారం మండల కేంద్రం లోని గ్రంథాలయాన్ని సందర్శించారు. విద్యార్థులు ఆసక్తితో గ్రంథాలయ అధికారిని పలు ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృతి చేసుకున్నారు. గ్రంథాలయం ఎప్పుడు ప్రారంభించబడింది, సభ్యత్వం కొరకు చేయా ల్సిన పనులు తదితర అంశాల గురించి గ్రంధాలయ అధికారిణి విద్యార్థుల సందేహాలకు సమాధానాలు ఇచ్చి విద్యార్థులను సంతృప్తి పరిచారు. రాబోయే భవిష్యత్ కాలంలో తాము కూడా గ్రంధాలయాన్ని ఉపయోగించు కుని ఉద్యోగాలను సంపాదించి ఈ గ్రంధాలయానికి ఉన్న పేరు ప్రఖ్యాతలను మరింత ఇనుమడింపజేస్తామని చెప్పడం ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో 5, 6, 7వ తరగతి విద్యార్థులు, పాల్గొన్నారు. వీరితో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్‌తో పాటు ఉపాధ్యాయులు అంజయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన

కోదాడ రూరల్, జూలై 2 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులు రూ. 3 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను వార్డు కౌన్సిలర్ కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్‌యాదవ్, కమీషనర్ మహేశ్వర్‌రెడ్డిలు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ జ్యోతి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సహకారంతో వార్డును దశల వారీగా అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు ప్రతాపరెడ్డి, కార్యదర్శి మార్కపూడి రామకృష్ణ, కాపుగల్లు పిఏసిఎస్ చైర్మన్ నంబూరి సూర్యం, రామినేని సత్యనారాయణ, దేవరం శ్రీనివాసరెడ్డి, మేళ్లచెరువు రామకృష్ణ, కిషోర్‌కుమార్, ఎండి మౌలానా తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో కాంగ్రెస్‌దే అధికారం

నడిగూడెం, జూలై 2 ప్రభాతవార్త



జరగబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టడం ఖాయమని పార్టీ సీనియర్ నాయకులు పందిరి వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్ అన్నారు. ఆదివారం తెలంగాణ జనగర్జనకు ఖమ్మం తరలివెళ్లిన సందర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్‌కు పెరుగుతున్న ఆదరణను చూసి అధికార బిఆర్ఎస్ నాయకులు భయపడుతున్నారన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టడం ఖాయమన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లింగరాజు, ప్రతాప్‌రెడ్డి, ఎస్‌కె రియాజ్, రషీద్, శ్రీరామ్, వంశీ, విజయ్, రామకృష్ణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బీసీల పట్ల పాలకులది సవతి తల్లి ప్రేమ

**కోదాడ టౌన్, జూలై 2 (ప్రభాతవార్త)**

ప్రతి సారి ఎన్నికలు రాగానే బీసీల పట్ల పాలకులు కపట ప్రేమ వలకబోస్తూ సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర తెలంగాణ అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ ఆరోపించారు. ఆదివారం స్థానిక పెరిక హాస్టల్‌లో జరిగిన కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల స్థాయి బీసీ సంక్షేమ సంఘం, ప్రజా సంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బీసీల మధ్య ఐక్యత లేకపోవడంతో బీసీల మధ్య చిచ్చులు పెట్టి అగ్రవర్ణాల వారు పబ్బం గడుపుకుంటున్న విషయాన్ని బీసీలంతా గ్రహించాలని, ఇంతకాలం పాలకులు చెప్పే మోసపూరిత మాటలకు బలైపోయారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ ఐక్యత ద్వారా రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని తద్వారా బీసీలకు చట్టబద్దంగా రావాల్సిన అన్ని



రకాల హక్కులు పొందవచ్చన్నారు. ఓటు అనే ఆయుధం ద్వారానే ఇది సాధ్యమవుతుందని, రానున్న కాలంలో బహుజనులది రాజ్యాధికారం కావాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదేపల్లి కృష్ణమాచారి మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లోనూ బీసీ సంక్షేమ సంఘంతో పాటు ప్రజా సంఘాల నిర్మాణం పూర్తి చేయాలని, ముఖ్యంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు వర్ణనాతీతమన్నారు. కోదాడ నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఇనుగుర్తి వెంకట నరమణాచారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లేపల్లి అంజి, ధూళిపాల ధనుంజయనాయుడు, గాలి శ్రీనివాస్‌నాయుడు, పచ్చిపాల రామకృష్ణ, వీరబోయిన లింగయ్యయాదవ్, ధూళిపాల శ్రీనివాస్, నిగిడాల వీరయ్య, బచ్చు రాజ్యం, శెట్టి రామచందర్‌రావు, పిల్లుట్ల శ్రీనివాస్, శ్రీనివాస్ తాడోజు, శ్రీకాంత్‌చారి, బర్మావత్ సీతారాంసింగ్, ఎర్రసాని నాగమణి, మండవ నాగమణి, కొండ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపికి అవకాశం ఇవ్వాలి

**ప్రభాతవార్త, సూర్యాపేట**



సూర్యాపేట పట్టణంలోని 20వ వార్డులో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిజెపి నాయకులు ఆదివారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. వార్డు అధ్యక్షుడు పెనుగొండ రవివర్మరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చలిగంటి వీరేంద్ర, ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో బిజెపిని గెలిపించి ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఆరు రోజులుగా పట్టణంలోని పలు వార్డుల్లో నీరు సరఫరా కాక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ల మరమ్మత్తుల పేరుతో నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ట్యాంకర్‌లతో నీరు సరఫరా చేసినప్పటికీ సరిపోవడం లేదన్నారు. ఇంటి పన్నులు, విద్యుత్ చార్జీలు పెంచడం ప్రధానం కాదని, నీరు సక్రమ సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం కింద మంజూరు చేసిన నిధులతో పట్టణంలో అభివృద్ధి పనులు చేపడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం నిర్వహించారు. బిజెపి అధికారంలోకి వస్తే ఉచిత విద్య, వైద్య సౌకర్యం కల్పించడంతో పాటు అర్హులైన నిరుపేదలందరికీ ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన కింద ఇళ్ల నిర్మించి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నర్సింహ, ధనుంజయనాయుడు, పట్టణ అధ్యక్షుడు అభి, జిల్లా అధికార ప్రతినిధి పల్స మల్సూరుగౌడ్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మీర్ అక్బర్, సభ్యులు పరిపూర్ణాచారి, క్రాంతిరెడ్డి, వెంకన్న, విజయకృష్ణ, హరికృష్ణ, పరశురాములు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో రెండు ఆవులు మృతి

**అనంతగిరి, జూలై 2 (ప్రభాతవార్త)**



మండల పరిధిలోని బొజ్జగూడెం తండా గ్రామ శివారులో ఉన్న హైవే పవర్ మేక్ కంపెనీ వద్ద ఎటువంటి భద్రతా చర్యలు లేకుండా ట్రాన్స్‌ఫార్మర్ చేయడంతో ఆదివారం గ్రామానికి చెందిన గుగులోతు కమలాకు చెందిన రెండు ఆవులు మేతకు వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతానికి గురై మృతి చెందాయి. దీంతో భాదితులు రోధిస్తున్నారు. మృతి చెందిన ఆవుల విలువ రూ. సుమారు 2 లక్షల వరకు ఉంటుందని, సంబంధిత యాజమాన్యం, ప్రభుత్వం స్పందించి పరిహారం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## అండర్ డ్రైనేజి నిర్మాణ పనులను ప్రారంభించిన ఎంపిటిసి

**మఠంపల్లి/గూడ, జూలై 2 (ప్రభాతవార్త)**



మండలంలోని మేటివండా పురం గ్రామపంచాయితీ పరిధిలో అండర్ డ్రైనేజి నిర్మాణ పనులను నామాపురం ఎంపిటిసి ఊరిపక్క సరిత నాగేష్ ఆదివారం ప్రారంభించారు. జిల్లా పరిషత్ నిధుల నుండి మంజూరైన రూ. 5 లక్షల నిధులతో ఈ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపిటిసి పరిధిలోని గ్రామాలభివృద్ధియే తన ధ్యేయమని, ముమ్ముందు మరింత అభివృద్ధి కోసం బిఆర్ఎస్ ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

## దొంగ సంతకాలతో భూమిని కాజేశారని భాదితుడు ఆవుల మహేష్ ఆరోపణ

**అనంతగిరి, జూలై 2 (ప్రభాతవార్త)**


వీలునామా ప్రకారం నాకు చెందాల్సిన భూమిని నాకు కాకుండా దొంగ సంతకాలతో ఫోర్జరీ చేసి భూమిని కాజేశారని మండల కేంద్రానికి చెందిన ఆవుల మహేష్ ఆరోపించారు. ఈ విషయమై ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన మా అమ్మమ్మ జగ్గాని మల్లమ్మ ఆలనా పాలనా చూస్తూ ఉండడంతో ఆమె తన పేరు మీద ఉన్న సర్వే నెంబర్ 1446/3లో గల 25 కుంటల భూమిని తన తదనంతరం తన మరువడైన నాకు భూమి చెందుతుందని రిజిస్టర్ వీలునామాలో ఆమె స్పష్టంగా రాశారని తెలిపారు. ఆమె ఫిబ్రవరి నెలలో మృతి చెందడంతో ఆమె కొడుకు పిల్లలు జగ్గాని వెంకన్న, జగ్గాని రామారావు, పద్మలు గ్రామ రెవిన్యూ అధికారి సైదాజానీతో పాటు తమ సామాజిక వర్గానికి చెందిన రేషన్ డీలర్ అంతయ్యలు కలిసి దొంగ సంతకాలు ఫోర్జరీ చేసి వారి ముగ్గురి పేరు మీదకు భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. మా అమ్మమ్మకు కూతుర్లు ఉన్నా వారి సంతకాలను వారికి తెలియజేకుండానే ఫోర్జరీ చేశారని ఆయన వాపోయారు. రిజిస్టర్ వీలునామాలో స్పష్టంగా భూమి నాకే చెందుతుందని రాసినప్పటికీ భూమిని నాకు కాకుండా దొంగ సంతకాలతో వారి పేరు మీదకు రిజిస్ట్రేషన్



చేపించుకున్న విషయాన్ని సంబంధిత మండల రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. అంతే కాకుండా కోర్టులో కూడా న్యాయం చేయాలంటూ పిటిషన్ వేసానని తెలిపారు. డబ్బులకు ఆశపడి నాకు చెందాల్సిన భూమిని నాకు కాకుండా చేసిన వ్యక్తులపై, దొంగ రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు రెవిన్యూ అధికారులను కోరారు.

## ప్రతి పేద గడపకు పెద్ద కొడుకునవుతా : డాక్టర్ అంజి యాదవ్

**అనంతగిరి, జూలై 2 (ప్రభాతవార్త)**



నియోజకవర్గంలో ప్రతి పేదవారి కుటుంబంలో నేనుంటా అంటూ ముందుకు వచ్చి వారిని ఆదరించి వారికి చేదోడు వాదోడుగా ఉంటానని డాక్టర్ మల్లెబోయిన అంజియాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వసంతాపురం గ్రామానికి చెందిన సాలె వినయ్ గత కొద్ది రోజుల క్రితం ప్రమాదానికి గురయ్యాడన్న విషయాన్ని తెలుసుకున్న ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబంలో ఏదైనా ఇబ్బంది జరిగితే ఆ కుటుంబం ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులకు గురి అవుతుందని ఆయన తెలిపారు. గ్రామాల్లో పేదవారు కూడబెట్టుకున్న కొద్దిపాటి డబ్బులు విద్య, వైద్యానికి ఖర్చుపెట్టి ఆ కుటుంబం నానా ఇబ్బందులకు గురవుతుందన్నారు. గ్రామాల్లో ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే విద్య, వైద్యాన్ని వారికి ఉచితంగా అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నియోజకవర్గంతో ఎంతో మందికి అండగా ఉంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటానన్నారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్కరు తనను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్‌నాయుడు, శేఖర్, బండి గోపి, కత్తి మాల వెంకన్న, పులిగండ్ల శ్రీనివాసరావు, మొండితోక రాములు, సాయి, యేసు, నెమ్మాది శ్రీను, మొండితోక బాబు, రాకేష్, బూక్యా రాంచంద్, సాలె గోపి తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధ వీరుల త్యాగాలను తెలంగాణ ప్రభుత్వం విస్మరించదు

**కోదాడ టౌన్, జూలై 2 (ప్రభాతవార్త)**

భారత్ - పాక్ మధ్య జరిగిన కార్గిల్ యుద్ధంలో అమరుడైన లాన్స్ నాయక్ పి. గోపయ్యచారి త్యాగం చిరస్మరణీయమని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని లారీ అసోసియేషన్ సమీపంలో జాతీయ రహదారిపై ఇండియన్ వెటరన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్గిల్ యుద్ధ వీరుడు లాన్స్‌నాయక్ గోపయ్య చారి విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శత్రువులు దేశ సరిహద్దులు దాటి రాకుండా సరిహద్దుల్లో నిలబడి పహారా కాసి దేశ ప్రజలకు కంటికి రెప్పలా కాపాడుతున్న సైనికుల త్యాగాలు వెలకట్టలేమన్నారు. కుటుంబాలను వదిలి జీవితాలను త్యాగం చేసి ప్రజలకు రక్షణ కల్పిస్తున్న సైనికులు నిజమైన దేవుళ్లు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సైనికుల త్యాగాలను విస్మరించదన్నారు. దేశం కోసం ప్రాణం త్యాగాలు చేసిన సైనికుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ప్రాణత్యాగంతో గోపయ్యచారి రాష్ట్ర పేరు ప్రఖ్యాతలను ప్రపంచ వ్యాప్తంగా చాటారని కొనియాడారు. గోపయ్య చారి ఆశయాలను సాధించాలన్నారు. విగ్రహాన్ని ఏర్పాటు చేసిన వెటరన్స్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వెటరన్స్ అసోసియేషన్ సభ్యులు, గోపయ్య చారి కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్య వైశ్యులకు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

- రూ.2 లక్షల విరాళం ప్రకటించిన జిల్లా రైస్ మిల్లర్స్అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య

- జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మాశెట్టి అనంతరాములు, ప్రధాన కార్యదర్శి బండారు రాజా

*హుజూర్‌నగర్ జూలై 2 ప్రభాతవార్త*

రాష్ట్రంలో నిరుపేదల అభు య్నన్నతి కోసం ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు మాశెట్టి అనంతరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు రాజా, రాజకీయ కమిటి చైర మ్న్ తాటికొండ సీతయ య్లు కోరారు. ఆదివారం హుజూర్‌నగర్‌లోని వాసవి భవన్‌లో సూర్యపేట జిల్లా ఆర్యవైశ్ య్ సంఘం ద్వితీయ సమావేశంలో మాట్లాడుతూ కార్పోరేట్ సంస్థలు నిత్యావసర సరుకులలో వ్యాపారాలు ప్రారంభి ంచి గ్రామస్థాయి నుండి పట్టణాల వరకు వ్యాపారాలు చేస్తుండటంతో మద్య తరగతి చిరు వ్యాపారస్థులు ఆర్థికంగానష్టపోతున్నారని దీనికి తోడు అన్ని కులాల వారు వ్యాపారరంగంలో భాగస్వామ్యం కావడంతో ఆ వృత్తినే నమ్ముకున్న మద్యతరగతి, సామాన్య ఆర్యవైశ్యులు ఆర్థికంగా నష్టపోతూ గుమస్తాలుగా, కూలీలుగా మారిపోతున్నారని వారిని ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలన్నారు. ఆర్థికంగా ఉన్న ఆర్యవైశు య్లు దేవాలయాలు, స్వచ్ఛంద సంస్థలకు దానధరా మ్లు చేస్తుంటారని వాటికి తోడుగా మద్యతరగతి, నిరుపేద ఆర్యవై శ్యులను గుర్తించి ఆదుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లావ్యాప్తంగా ఉన్న మండలాల



ఆర్యవైశ య్ కమిటిలు, గ్రామాలలో పేద ఆర్యవైశ్యులను గుర్తించి ప్రభుత్వంద్వారా సహకారం అందించే విధంగా కృషి చేయాలని కోరారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం విద్యానిధికి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి సోమ నర్స య్య రూ.2 లక్షల విరాళాన్ని ప్రకటించి చదువులో రాణిస్తున్న ఆర్యవైశ్య విద్యార్థులకు సహాయం అందించాలన్నారు. సూర్యపేట జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన సోమ నర్స య య్ను ఈ సందర్భంగా ఘనంగా సన్మానిం చారు. హుజూర్‌నగర్‌కు చెందిన నూకల శ్రవణ్‌కుమార్ ఐసెట్‌లో రాష్ట్ర ప్రథమ ర్యాంక్ సాధించడం పట్ల ఘనంగా సన్మానించారు. నిరుపేద ఆర్యవైశ య్ కుటుంబానికి చెందిన సరస్వతి పుత్రునికి ఇంటర్ ద్వితీయ సంవత్స రం ఫీజు కోసం పలువురు ఆర్యవైశ్యులు రూ.80 వేలు విరాళంగా అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం కోశాధికారి తెల్లాకుల వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు నీలా వంశీ, మహిళ సంఘం అధ్య క్షురాలు గుండా శ్రీదేవి, సుధాకర్ పివిసి అధినేత నీలా మహదేవ్, ఆర్యవైశ య్ సంఘం నాయకులు కుక్కడపు రామమోహన్, ఒరుగంటి నాగేశ్వరావు, బిక్కుమళ్ల ఉపేందర్, పొలిశెట్టి నర్సి ంహారావు, గుండా రమేష్, మంచాల రంగయ్య, గోపారపు రాజు, బచ్చు పురుషోత్తం, భువనగిరి విజయ్‌కుమార్, మిర్యాల సుధాకర్, కలకోట లక్ష్మయ్య,యాదా కిరణ్, మట్టపల్లి రమేష్, మాశెట్టి ఇందిర, సోమ పద్మ, కలకోట అనిత, జగిని ప్రసాద్ , గణేష్ గుంటూరు రాము, కాసం రవీందర్, తడకలమళ్ల నర్సి ంహస్వామి, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, కందిబండ శ్రీనివాసరావు, గోళ్లసుధాకర్, మాశెట్టి మోహన్, సత్యనారాయణ, ఊట్కూరి నటరాజ్, ఈగా శ్రీనివాసరావు, గుండా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో మహా పురుషులు గురువు

- ఆర్ఎస్ఎస్ జిల్లా విభాగ్‌ప్రచార్ ప్రముఖ్ వంగర భరద్వాజ్

*నేరేడుచర్లటౌన్ జూలై 2 ప్రభాతవార్త*

సమాజంలో మహాపురుషుడు గురువని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జిల్లా విభాగ్ ప్రచార్ ప్రముఖ్ వంగర భరద్వాజ్ అన్నారు. ఆదివారం నేరేడుచర్లలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆషాఢ పౌర్ణ మి, గురుపౌర్ణమి సందర్భంగా ఆర్ఎస్ఎస్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన గురుపూజా మహోత్స వంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విచక్షణ గురించి బోధించేది గురవన్నారు. తొలి గురువు అమ్మ అయితే మలి గురువు ఉపాధ్యాయుడేఅని పేర్కొన్నారు. గురువు అజ్ఞానం అనే అంధకారాన్ని నశింపజేసి వెలుగు వైపు నడిపిసా ్తరు కాబట్టే సనాతన భా రతీయ సంస్కృతి సాంప్ర దాయాలలో గురువుకి, గురుపూజకి ప్రాధాన్యత





సంతరించుకుందని పేరొ ్కన్నారు. హిందు సంస్కృతి, సాంప్రదాయాలకు మూలమైన వేదాలందించిన ఆదిగురువు వేదవ్యాస మహర్షి జయంతి ఆషాఢ పౌర్ణమి గురు పౌర్ణమిగా పరిగణిస్తున్నారని పేరొ ్కన్నారు. భారతదేశ చరిత్రకు సాక్ష ్యం కాషాయధ ్వజం మా త్రమే అని అందుకే గురుపౌర్ణమినాడు గురువైన భగవ ద్వాజాన్ని పూజించడం ధర్మంగా భావిస్తూ గురుపూజా మహోత్స వం హిందు సమాజ నిర్మాణానికి నాంది కావాలని కోరారు. మొదట భగవత్ ధ్వజాన్ని అలంకరించి భారత్ మాత ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ హెగ్డేవార్, గురూజీ ఫొటోలకు పూలమాలలువేసి ప్రణామం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానో పాధ్యాయుడు పోరెడ్డి శ్రీరాంరెడ్డి, వేణు గోపాల్‌రెడ్డి, బాల వెంకటేశ్వర్లు, సంకలమద్ది సత్య నారాయణరెడ్డి, రాచకొండ శ్రీనివాస్, మాశెట్టి మోహన్, తాళ్ల నరేందర్‌రెడ్డి, పారేపల్లి అశోక్, బట్టు మధు, మాశెట్టి లక్ష్మయ య్, పైడిమర్రి వాసు, మెట్టు మధుసూదన్‌రెడ్డి, రాము, గెల్లి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, జెట్టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ టిడిపి నాయకుల సమావేశం

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 2 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని రైస్ మిల్లర్ ్స అసోసియేషన్ భవన్‌లో అన్ని మండలాల టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు, నియోజకవర్గస్థాయి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నల్లగొండ పార్లమెంట్ అధికార ప్రతినిధి సోమగాని నరేందర్‌గౌడ్ మాట్లాడుతూ హుజూర్‌నగర్ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్‌ను మార్చడానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌ను కలవనున్నట్లు తెలియజేశారు. నియోజకవర్గ నాయకులు ముక్తకంఠంతో ఇంఛార్జ్‌ను మార్చాలని, ఎక్కడో ఏదో లోపంతో వెంకటేశ్వర్లు నియామకం నియోజకవర్గ ఇంఛార్జ్‌గా నియమింపబడ్డాడని, నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు అసంతృప్తితో ఉన్నారని ఈ విషయంలో పార్టీ అధిష్టానాన్ని కలిసి నియోజకవర్గ ఇంచార్ ్జను సరైన వ్యక్తిని నియమించే విధంగా ప్రయత్నం చేయాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ నేరేడుచర్ల పట్టణ అధ్యక్షులు పాల్వాయి రమేష్, మాజీ పార్లమెంట్ బిసి సంఘ అధ్యక్షులు బెల్లంకొండ రామజోగి, మాజీ బిసిసెల్ రాష్ట్ర కార్యదర్శి ఎలక వెంకటేశ్వర్లుగౌడ్, హుజూర్‌నగర్ పట్టణ అధ్యక్షులు ఎస్‌కె.అలీ, నేరేడుచర్ల మండల అధ్యక్షులు ఇంజమూరి వెంకటయ్య, చింతలపాలెం మండలపార్టీ అధ్యక్షులు గోవిందు, హుజూర్‌నగర్ రూరల్ మండలపార్టీ అధ్యక్షులు నేలపట్ల అంజయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ కార్మికుల ధర్నాను జయప్రదం చేయండి

- సిఐటియు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి

*నేరేడుచర్లటౌన్ జూలై 2 ప్రభాతవార్త*



భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 7న సూర ్యపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందునిర్వహించే ధర్నాను విజయ వంతం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి కోరారు. ఆదివారం నేరేడుచర్లలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు యారవ శ్రీనివాస్‌తో కలిసి ధర్నా కరప త్రాలను విడుదల చేసిన సందర్భంగా మాట్లాడుతూ కార్మికులందరు తమ హక్కుల సాధన కోసం ఉద్యమించా లన్నారు. కార్మిక సంక్షే మ బోర్డులో ఉన్న రూ.1800 కోట్లను కార్మికుల కోసం ఖరు ్చ చేయాలన్నారు. సంక్షేమ బోర్డులో నమోదైన 60 సంవత్స రాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు రూ.5వేలు పెన్షన్ మంజూరు చేయాలని, డబల్ బెడ్‌రూం ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, మోటార్ సైకిళ్లు మంజూరు చేయాలన్నారు. అన్ని ప్రజా సంఘాలతో సలహాకమిటి బోగస్ వెలే ్ఫర్ బోర్డుకార్డును తొలగించి పెండింగ్‌లో ఉన్న క్లయిమ్‌లకు నిధులు మంజూరు చేయాలని డి మాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 7న సూర్యపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే మహా ధర్నాకు లేబర్‌కార్డులు ఉన్న ప్రతి ఒక్కరు పాల్గొని జయ ప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# బిసి సంక్షేమ సంఘ జిల్లా గౌరవ అధ్యక్షులుగా శెట్టి రామచంద్రరావు

*మేళ్ళచెరువు జూలై 2 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్ళచెరువు గ్రామానికి చెందిన బిసి సంఘ ముఖ్య నాయకులు శెట్టి రామచంద్రరావుకు ఆదివారం జిల్లా బిసి సంఘ గౌరవ అధ్యక్షులుగా నియామకపత్రాన్ని సంఘ జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య, రాష్ట్ర అధ ్యక్షులు ఎర్ర సత్యనారాయణ చేతులమీదుగా అందజేశారు. మేళ్ళ చెరువు మండలంలోని బిసి కులస్థులంతా అ న్ని గ్రామాల బిసి కుల సంఘా లు హర్షం వ్యక్తం చేస్తూ శెట్టి రామచంద్రరావును అభినందించారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ నిరుపేద బిసి కుటుంబాలకు సహాయ సహకారాలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమాలలో మేళ్ళచెరువు మండలంలోని అన్ని గ్రామాల బిసిసంఘ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

*మేళ్ళచెరువు జూలై 2 ప్రభాతవార్త*





మండలకేంద్రమైన మేళ్ళచెరువు నుండి శనివారం అర్ధరాత్రి హుజూర్‌నగర్‌కు మోటార్‌సైకిల్‌పై వెళుతున్న షేక్ సా జిద్, కనగాల నవీన్ మిట్టగూడెం సమీపాన గల సాగర్ కాలువలో వాహనం పడిపోవడం వలన సాజిద్ (26) అ క్కడికక ్కడే మృతి చెందాడు. నవీన్ హుజూర్‌నగర్ ప్రభుత్వ వైద్యశాలలో వైద్య సహాయం పొందుతున్నాడు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ సురేష్‌యాదవ్ తెలిపారు.

## తాటి, ఈత వనాలను పరిరక్షించుకోవాల్సిన భాధ్యత గీత కార్మికులదే: పల్లె రవికుమార్

మర్రిగూడ, జూలై 2 ప్రభాతవార్త



తాటి, ఈత వనాలను పరిరక్షించుకుని గీత కార్మికులు కుల వృత్తి_ని అభివృద్ధి చేసుకోవాలని రాష్ట్ర కల్లు గీత కార్పోరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని లెంకలపల్లి గ్రామంలోని సరే్వ నెంబర్ 22, 58, 67లలో సుమారు ఆరు ఎకరాల్లో పెంచుతున్న ఈత, ఖర్జూర చెట్లను ఆయన పరిశీలించారు. అనంతరం 86 సంవత్సరాల వయస్సులో కూడా తాటి చెట్లను ఎక్కుతూ కల్లు గీస్తున్న గ్రామానికి చెందిన గౌడ సంఘం చైర్మన్ ఐతగోని పాపయ్యగౌడ్‌ను ప్రశంసించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ఈత, ఖర్జూర చెట్ల పరిరక్షణ కోసం తన వంతుగా రోడ్డు సౌకర్యం కల్పించి ఫెన్సింగ్ కూడా చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పల్లె రవికుమార్‌గౌడ్‌ను గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐతగోని వెంకన్నగౌడ్, యాదగిరి, చెరుకు లింగం గౌడ్, అంజయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల సంఘం బలోపేతానికి సహకరించాలి

మర్రిగూడ, జూలై 2 ప్రభాతవార్త



గీత కార్మికుల సంఘం బలోపేతానికి అదే విధంగా సమస్యల పట్ల కృషి చేయాలని ఆ సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎరుకల నిరంజన్‌గౌడ్ కోరారు. ఆదివారం హైద్రాబాద్ ఎల్‌బినగర్ ధర్మభిక్షం భవన్‌లో రాష్ట్ర కౌని్సల్ సమావేశ అధ్యక్షుడు బొమ్మగాని ప్రభాకర్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. మర్రిగూడ మండలంలో అధిక సంఖ్యలో గీత కార్మికులు కుల వృత్తిపైనే ఆధారపడి ఉన్నందున సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.

## అధికారులూ! మాపై అల్లుకున్న తీగలను తొలగించరూ!!

మర్రిగూడ, జూలై 2 ప్రభాతవార్త





అధికారులూ! మాపై అల్లుకున్న తీగలను తొలగించరూ!! మా నుండి ప్రమాదాలకు మృతి చెందువుతున్న మూగ జీవాలను కాపాడరూ అంటూ తీగలు అల్లుకున్న ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు ట్రాన్స్‌కో అధికారులను కోరుతున్నాయి. మండలంలో మర్రిగూడ, శివన్నగూడ, కమ్మగూడ, దామెరభీమనపల్లి, రామిరెడ్డిపల్లి పరిధిలోని ఇలా పలు చోట్ల తీగలు అల్లుకుని ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదాలకు నిలయంగా మారాయని, దీంతో మూగజీవాలు మేత మేస్తూ విద్యుద్ఘాతానికి గురై మృతి చెందిన సంఘటనలు అనేకం ఉన్నాయని అధికారులకు గుర్తు చేశాయి. అయినప్పటికీ బిల్లులు వసూలు చేయడంలో అధికారులు ఎంత శ్రద్ధ వహిసు_న్నారో ఇలాంటి సమస్యల పరిషా ్కరంలో కూడా వెంటనే తగు చర్యలు చేపట్టాలని ట్రాన్స్‌ఫార్మర్లు, తీగలు అల్లుకున్న స్తంభాలు అధికారులను కోరుతున్నాయి.

# కొనసాగుతున్న రైతుల ఆందోళనలు

మర్రిగూడ, జూలై 2 ప్రభాతవార్త

మండలంలోని మర్రిగూడ, ఎరుగండ్లపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వ అధికారులు, మిల్లర్ల నుండి దగా పడిన రైతులు ఆందోళన కొనసాగిస్తున్నారు. మర్రిగూడ పిఎసిఎస్ చైర్మన్, కార్యదర్శి కనుసన్నల్లోనే రైస్ మిల్లు యజమానులు అక్రమ కోతలకు గురి చేసి తమను నష్టాలకు గురి చేశారని దీంతో తాము తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటునా ్నమని, ఈ రెండు కేంద్రాల పరిధిలో 629 మంది రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ విషయంపై గత 25 రోజులుగా ధర్నాలు, రాస్తారోకోలు చేస్తూ పిఎసిఎస్ కార్యాలయానికి తాళాలు వేసినప్పటికీ సంబంధిత ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని రైతులు వాపోయారు. గతంలో ఒక సంచికి కెజి మాత్రమే కోత విధిస్తామన్న నిర్వాహకులు 1.95 టన్నుల వరిని తరుగు తీయడంతో రూ. 60 లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు కారకులైన చైర్మన్, కార్యదర్శి, మరి కొంత మంది డైరెక్టర్ల పాత్ర కూడా ఉందంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇటీవల ఆగ్రహానికి గురైన రైతులు కార్యాలయంలో ఫర్నిచర్ ధ్వంసం కూడా చేశారు. ఇటీవల కాలంలో రైతులు, కార్యాలయ సిబ్బంది మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లో పరస్పరం ఫిర్యాధు కూడా చేసుకున్నారు. భారీ మొత్తంలో జరిగిన అవినీతి విషయాన్ని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సంబంధిత మిల్లర్లు, చైర్మన్, సెక్రటరీలను కూడా తీవ్రంగా మ ందలించినట్లు సమాచారం. ఇట్టి విషయంపై తగు విచారణ చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించినట్లు విశ్వసనీయ సమాచారం,

## భాదిత కుటుంబాలకు ఆర్థిక సాయం

చిట్యాల రూరల్, జూలై 2 ప్రభాతవార్త



మండలంలోని వెలిమినేడు గ్రామంలోని 2వ వార్డుకు చెందిన వరికుప్పల యాదయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం విషయం తెలుసుకున్న బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకురాలు అంతటి పారిజాత నర్సింహ గౌడ్ గ్రామంలోని యాదయ్య నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. భాదిత కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన ఆరూరి అంజయ్య ఇటీవల మృతి చెందారు. మృతుని నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదినకర్మకు హాజరై ఆమె పూలు వేసి అంజలి ఘటించారు. రూ. 5 వేల నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కాటం సత్తయ్య, దేవాలయ మాజీ చైర్మన్ గోలి గణేష్, ఏనుగు పద్మారెడ్డి, కరూ ్దరి అంజిరెడ్డి, కర్నూరి మల్లారెడ్డి, మారగోని యాదయ్య, దేశబోయిన మల్లేష్, గోలి మహేష్, అంశల శ్రవణ్, ఎల్లంల లక్ష్మయ్య, మాస రమేష్, గుండెపూరి చంద్రయ్య, ఆరూరి నర్సి ంహ, మేడి రాములు, క ంచుకొమ్ముల శివ, చిరగని శ్రీశైలం, ఆరూరి పాండు, చెరుకు నాగరాజు, చిరగోని గణేష్, మేడి రాజు, గోలి నరేష్, ఉమ్మెంతల శివ, దేశబోయిన మురళి, బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

చిట్యాల రూరల్, జూలై 2 ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని పెద్దకాపర్తి గ్రామ శివారులోని జాతీయ రహదారిపై ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమ బెంగాల్ రాష్ట్రం మేదినీపూర్ జిల్లా నయాగ్రాం ప్రాంతానికి చెందిన బచుసింగ్ గత కొన్ని సంవత్సరాలుగా పెద్దకాపర్తి శివారులోని రాంనాధ్ ఫౌల్ట్రీ ఫారంలో తన భార్యతో కలిసి కూలీగా పనిచేస్తున్నారు. కాగా ఆదివారం తెల్లవారు జామున గాంధీ గుడి సమీపంలో చిట్యాల వైపు వెళ్తు రోడ్డు దాటుతుండగా హైద్రాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో బచుసింగ్(54) తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి భార్య అంజనాసింగ్ ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవి తెలిపారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన బిఆర్‌ఎస్ నేత పింగల్‌రెడ్డి

బీబీనగర్, జూలై 2 ప్రభాతవార్త

బీబీనగర్ మండల కేంద్రంలో పెద్ద చెరువు అలుగు వద్ద గల సం.రం కురిసిన వర్షాల వల్ల అతి తీవ్రంగా అలుగు పోయడంతో , అలుగు కింది భాగం చాలా దెబ్బతిన్నది. గ్రామం నుంచి అండర్ పాస్ ద్వారా ఈ మార్గం ద్వారా చెరువు కట్టపైకి వెళ్లుటకు, శ్మశాన వాటిక, జైనపల్లికి మూగ జీవాలు, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులకు గురౌతున్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయించారు. చేపట్టిన పనులను బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్‌గూప్త, బిఆర్‌ఎస్‌వై మండల అధ్యక్షులు ఎలుగల నరేందర్‌లు సందర్శించి పరిశీలించారు.



## పేదలందరికీ ఇళ్లతో పాటు రూ. 5 లక్షలు ఇవ్వాలి: సీపీఎం

చిట్యాల రూరల్, జూలై 2 ప్రభాతవార్త



ఇండ్లు, ఇంటి స్థలం లేని పేదలందరికీ ఇంటి స్థలంతో పాటు గృహలక్ష్మి పథకం కింద రూ. 5 లక్షలు ఇవ్వాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల పరిధిలోని చిన్నకాపర్తి గ్రామంలో శనివారం రాత్రి జరిగిన ప్రజా సంఘాల ఐక్య వేదిక సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుతా ్వలు ఇళ్ల స్థలాలకు సేకరించిన భూమిని ఇంటి స్థలం లేని పేదలకు పంపిణీ చేయాలని కోరారు. నకిరేకల్ నియోజకవర్గంలో పూర్తి అయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను వెంటనే లబ్దిదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ నేడు నల్లగొండ కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వీరమళ్ల వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు కోనేటి రాములు, లోడె విష్ణుమూర్తి, రూపని ఇద్దయ్య, రొండి మారయ్య, బొడ్డు నర్సి ంహ, మామిడి గణేష్, వీరమళ్ల శంకరయ్య, మెట్టు చిన్న అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకం కింద రూ. 5 లక్షలు ఇవ్వాలి

చిట్యాల, జూలై 2 ప్రభాతవార్త

ఇండ్లు, ఇంటి స్థలం లేని పేదలందరికీ ఇంటి స్థలంతో పాటు గృహలక్ష్మి పథకం కింద రూ. 5 లక్షలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గృహలక్ష్మి పథకం కింద రూ. 3 లక్షలు ఇస్తామని ప్రకటించిందని, ఇంటి నిర్మాణం చేయడానికి అవసరమైన స్టీల్, సిమెంట్, ఇటుకలు, కూలీల చార్జీలు పెరిగినందున రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రక టించిన రూ. 5 లక్షలు ఇవ్వాలని, పేదలందరికీ ఇంటి స్థలంతో పాటు గృహలక్ష్మి పథకం కింద మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యకాస మండల కార్యదర్శి మెట్టు పరమేష్, మండల ఉపాధ్యక్షులు రెడపాక మల్లయ్య, నాయకులు రుద్రవరం మహేశ్వర్, కడగంచి నరసింహ, నాతి వెంకట్రామయ్య, ఆరూరి శంభయ్య, లోడే విష్ణు, నరసింహ, నకిరేకంటి రాములు, మెట్టు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ సీజ్

కనగల్, జూలై 2 ప్రభాతవార్త



అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను విశ్వసనీయ సమాచారం మేరకు సీజ్ చేసినట్లు ఎస్ఐ ఎన్. అంతిరెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల కే ంద్రమైన కనగల్‌కు చెందిన దేశిడి వినోద్ ఆదివారం కన గల్ వాగు నుండి అక్రమంగా తన ట్రాక్టర్‌లో ఇసుక తరలి స్తుండగా కనగల్ గ్రామ శివారులోని పట్టుకుని ఇసుక ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# బిసిల అభివృద్ధికి కృషి చేయాలి

చింతలపాలెం జూలై 2 ప్రభాతవార్త



జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు ఆదివారం కోదాడలో బిసి సంఘం ము ఖ్య కార్యకర్తల సమావేశం నిర్వ హించడం జరిగింది. ఈ కార్య క్రమంలో బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యర్ర సత్యనారాయణ, జిల్లా కన్వీనర్ ధూళిపాళ ధనుంజయనాయుడు కలిసి సూర్యాపేట జిల్లా గౌరవ అధ్యక్షునిగా శెట్టి రామచంద్రరావును, చింతల పాలెం మండల అధ్యక్షునిగా కిష్టాపురం గ్రామానికి చెందిన ఉల్లి నాగరాజును నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తిగత ప్రయోజనాల కంటే జాతి అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నియామకపత్రం అందుకున్న నాయకులు మాట్లాడుతూ తమకు అవకాశం ఇచ్చినప్రతి వారికి కృతజ్ఞతలు తెలుపుతూ మాశక్తి మేరకు బిసిల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.

# విశ్వబ్రాహ్మణుల ఫెడరేషన్‌కు నూ. 10 వేల కోట్లు కేటాయించాలి

చిట్యాల, జూలై 2 ప్రభాతవార్త

విశ్వబ్రాహ్మణుల ఫెడరేషన్‌కు రూ. 10 వేల కోట్లు కేటాయించాలని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. విశ్వబ్రాహ్మణుల దారిద్ర్య నిర్మూలనకు ప్రత్యేక పథకాలు తీసుకురావాలని 50 సంవత్సరాలు దాటిన ప్రతి విశ్వబ్రాహ్మణునికి వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని, సెప్టెంబర్ 17న విరాట్ విశ్వకర్మ జన్మదినాన్ని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా సెలవు దినం ప్రకటించాలని కోరారు. విశ్వబ్రాహ్మణ యువ కులకు రూ. 10 లక్షలు సబ్సిడీతో కార్పెంటర్, జ్యూయలరీ షాపులను ప్రోత్స హించాలన్నారు. స్వర్ణకారులపై పోలీసుల వేధింపులను కాపాడాలని, విశ్వకర్మ భవనం నిర్మించాలన్నారు. ఈ సమావేశంలో సొల్లేటి ఓం ప్రకాష్‌చారి, సంకోజు నరసింహాచారి, అందోజు మహేంద్ర చారి, గుంటూరు నర సింహ చారి, వెల్దుర్తి భూషణంచారి, ఘటోత్కచ అజయ్‌చారి, శంకరాచారి, చొల్లేటి శ్రీకాంతాచారి, చొల్లేటి నరసింహాచారి, అక్కెనపల్లి భీష్మాచారి తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల రిజర్వేషన్ల అమలులో ప్రభుత్వం విఫలం

బీబీనగర్, జూలై 2 ప్రభాతవార్త

సంక్షేమ పథకాల అమలులో వికలాంగుల రిజర్వేషన్లకు తూట్లు పొడిచే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు కనకబోయిన నాగరాజు అన్నారు. వికలాంగులకు లబ్ధి చేకూర్చలంటూ జిఓలు ఇచ్చిన దే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు చేతులు దులుపుకుంటుందని, ప్రభుత్వం విడుదల చేసిన జిఓల ప్రకారం ప్రతి పథకంలో ప్రతి నియోజకవర్గంలో వంద మందిలో 05 శాతం వికలాంగులకు, దళిత బంధు అలాగే గృహలక్ష్మీ పథకం, డబుల్ బెడ్ రూం ఇండ్లల్లో 05 శాతం కేటాయిస్తూ ప్రత్యేక ఉత్తర్వులు ఇవ్వాలని, నిరుపేద వికలాంగులకు అంత్యోదయ రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు.

# టిడిపి మండల అధ్యక్షునిగా భాస్కర్‌రెడ్డి

బీబీనగర్, జూలై 2 ప్రభాతవార్త



బీబీనగర్ టిడిపి మండల కమిటీ సమావేశం టి.టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నె సంజీవరావు ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షునిగా జొన్నవాడ భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా రావుల బస్వయ్య, దుందిగళ్ల రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా మోటె వీరేశం, కార్యనిర్వాహణ కార్యదర్శిగా చిలివేరు బాలయ్య, కోశాధికారిగా గడ్డ మీది సత్యనారాయణ, కార్యదర్శులుగా రాంచంద్రం, మారగోని నర్సింహాగౌడ్‌లు ఎన్నికయ్యారు. సమావేశంలో రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి సుర్కంటి జంగారెడ్డి, గడ్డం భాస్కర్‌గౌడ్ తదితరులున్నారు.

# ఉప ఎన్నికల హామీలు ఏమయ్యాయి : బిఎస్‌పి నేత అందోజు

చౌటుప్పల్, జూలై 2 ప్రభాతవార్త



గత మునుగోడు ఉప ఎన్నికల సమయంలో కొయ్యలగూడెం నుంచి అల్లాపురం వరకు బిటి రోడ్డు నిర్మాణ కోసం మంత్రి ప్రశాంత్‌రెడ్డి ఇచ్చిన హామీలు ఏమయ్యాయని, వెంటనే కొయ్యలగూడెం నుంచి అల్లాపురం వరకు బిటి రోడ్డు చేపట్టాలని డిమాండ్ చేస్తూ బిఎస్‌పి ఆధ్వర్యంలో ఆదివారం పాదయాత్ర చేపట్టి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జీ అందోజు శంకరాచారి మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పేద ప్రజలను మోసం చేయడంలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి వెన్నతో పెట్టిన విద్య అన్నారు. గత ఉప ఎన్నికల్లో సాక్షాత్తూ మంత్రి ప్రశాంత్‌రెడ్డి ఇచ్చిన వాగ్దానాలకు విలువలేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని

# మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా చైర్మన్‌కు ఘన సన్మానము

చౌటుప్పల్, జూలై 2 ప్రభాతవార్త



యాదాద్రి భువనగిరి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్‌గా ఎన్నికైన పాశం సంజయ్‌బాబును ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మత్స్య కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, బిఆర్ఎస్ మండల నాయకులు కానుగు బాలరాజు, మన్నె ఇంద్రసేనారెడ్డి, కత్తుల లక్ష్మయ్య తదితరులున్నారు.

# రాష్ట్ర క్రీడా పాఠశాలల్లో ప్రవేశాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

సంస్థాన్‌నారాయణపురం, జూలై 2 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలల్లో హకీంపేట, ఆదిలాబాద్, కరీంనగర ల్లోని పాఠశాలల్లో 4వ, ఐదవ తరగతుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు చిలివేరు సైదులు ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో జరిగే బాల బాలికలకు మండల విద్యాధికారి ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి పోటీలను ఈ నెల 5వ తేదీ లోపు జరుగాయన్నారు.

# రైతుల రుణమాఫీ ఏమైంది : టిడిపి

సంస్థాన్‌నారాయణపురం, జూలై 2 ప్రభాతవార్త

గత 2018 ఎన్నికల్లో నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన లక్షలోపు రైతు రుణమాఫీ పథకం ఏమైందని టి.టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇంచార్జీ జక్కలి అయిలయ్య యాదవ్ ఆరోపించారు. ఆది వారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 2018 ఎన్నికల ముందు సిఎం కేసిఆర్ రైతులకు మోసపూరితంగా హామీలు ఇచ్చి నేటి వరకు అమలు చేయకుండా మోసం చేశాడన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం కేవలం 4 మాసాల సమయం ఉందని, ఎప్పుడు రైతుల రుణమాఫీ అమలు చేస్తారన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన సర్కార్ నేడు ఓట్ల రాజకీయాల్లో భాగంగా బిసిలకు రూ.లక్ష రుణాలు అంటూ మరోసారి ప్రజలను మోసం చేయడం కోసం కేసిఆర్ కుట్ర పన్నుతున్నారని, రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు తగిన బుద్ది చెప్పాలన్నారు.

# చెర్వుఅన్నారం నూతన పాలసొసైటీ పాలకవర్గం ఎన్నిక

కట్టంగూర్,జూలై 2 ప్రభాతవార్త

మండలంలోని చెర్వుఅన్నారం గ్రామంలో నల్లగొండ,రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం పరిధిలోని నూతన పాలక వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈమేరకు ఆదివారం పాలకమండల సభ్యులు సమావేశమై నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన చైర్ పర్సన్‌గా సూరారపు జయమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకోగా పాలకవర్గ డైరె క్టర్లుగా దెండె యాదయ్య, నంద్యాల అనంతరెడ్డి, ఊట్కూరు యాదయ్య, నంద్యాల అంతిరెడ్డి, అద్దంకి లింగయ్య, కక్కిరేణి యాదమ్మ, కక్కిరేణి మల్లయ్య, దెండె లక్ష్మమ్మ, ఇరుగు వీరయ్యలను ఎన్నుకున్నారు. ఈకార్య క్రమంలో మదర్ డెయిరీ సూపర్‌వైజర్ కాసర్ల సాగర్‌రెడ్డి, వేతన కార్యదర్శి పొన్న అంజయ్య, రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చిరుమర్తి చొరవతో గ్రామాల్లో సిసిరోడ్లు

## పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు

కట్టంగూర్, జూలై 2 ప్రభాతవార్త



పల్లెల సమగ్రాభివృద్ధికి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఎంతో చొరవ తీసుకుంటున్నారని, అందులో భాగంగాల్లో ఆయా గ్రామాల్లో సిసి రోడ్లకు, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నారని కట్టంగూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పిఏసిఎస్) చైర్మన్ నూక సైదులు, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి,పామనగుండ్ల సర్పంచి వడ్డె సైదిరెడ్డిలు పేర్కొన్నారు. ఈమేరకు ఆదివారం వారు మండలంలోని అయిటి పాముల గ్రామపంచాయతీ పరిధిలోని రసూల్‌గూడెంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారంతో రూ.ఐదు లక్షలతో మంజూరై సిసి రోడ్డు పనులను వారు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పల్లె అన్నిరంగాల్లో అభివృద్ధిని సాధించిందన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి సిసి రోడ్లకు నిధులు మంజూరు చేయడంపై ఎమ్మెల్యే చిరుమర్తికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో అయిటిపాముల ఎంపిటిసిలు బెల్లి మహాలక్ష్మి సుధాకర్, వీరమ్మసైదులు, వార్డుసభ్యులు గోపగోని లింగమ్మ,జానయ్య, అనంతుల సైదులు, వంటెపాక దశరథ, ముక్కెర నాగరాజు, జంగిలి జలెందర్, చెవుగోని మారయ్య, పోలెబోయిన నాగరాజు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



# చండూరు ఎస్ఐగా ఉప్పు సురేష్

**చండూరు, 2 జులై, ప్రభాతవార్త:** చండూరు ఎస్ఐగా ఉప్పు సురేష్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన నవీన్‌కుమార్ నాంపల్లి సిఐగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రత విషయంలో ఎక్కడా రాజీ పడేదిలేదని అన్నారు.



## ఐఏఎస్ సాధించిన హిమవంశికి ఘన సన్మానం



**చండూరు, 2జులై, ప్రభాతవార్త:** చండూరు మండలం శిర్దేపల్లికి చెందిన వైద్యుడు దామర యాదయ్య కుమారుడు దామర హిమవంశి ఇటీవల వెల్లడించిన యూపిఎస్సీ సివిల్స్ ఫలితాల్లో ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం పాఠశాలను సందర్శించి విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణి చేశారు. ఐఏఎస్ సాధించిన సందర్భంగా హిమవంశిని ఉపాద్యాయులు ఘనంగా సన్మానించారు.

# కార్యకర్తలే పార్టీకి బలం

### వచ్చేఅసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌దే గెలుపు

### ఎమ్మెల్యే రవీంద్రకుమార్



**దేవరకొండ, 2జులై, ప్రభాతవార్త:** కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి అసలైన బలమని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చందంపేట మండలం పాత తెల్దేవరపల్లి గ్రామానికి చెందిన 100మంది ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పార్టీకి లేనంత బలమైన కార్యకర్తలు బిఆర్ఎస్‌కు మాత్రమే ఉన్నారన్నారు. కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని, ఏ సమస్య వచ్చినా నేరుగా తనతో చర్చించవచ్చన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలు తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్, రాష్ట్రంలో అమలుపరుస్తూ నిరుపేదల జీవితాలలో వెలుగులు నింపుతున్నారన్నారు. ఎందరో కార్యకర్తలు ఎన్నికల సమయంలో అన్ని పనులు వదులుకుని పార్టీ గెలుపుకు కృషి చేశారని, అటువంటివారిని ఎప్పుడూ మర్చిపోమన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధితో పాటు కార్యకర్తల బలం అధికంగా ఉండటంవల్ల వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్‌దే గెలుపు అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, యువజన విభాగం మండల అధ్యక్షుడుసయ్యద్, రమావత్ మోహన్ కృష్ణ, బొడ్డు గోపాల్ గౌడ్, అర్జున్ సింగ్, మద్దిమడుగు రవి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు గురుపౌర్ణమి వేడుకలు



### - ముస్తాబైన సాయిమందిరం

హాలియా, ప్రభాతవార్త. జూలై 2ః హాలియాలోని శ్రీషిరిడీ సాయిమందిరంలో సోమవారం నిర్వహించనున్న గురుపౌర్ణమి వేడుకలకు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అలయ కమిటీ అధ్యక్షులు తేలపోలు శేఖర్ తెలిపారు. గురుపౌర్ణమి సందర్భంగా అలయంలో తెల్లవారుజామున కాకడ హారతి, 108 కలశాలతో బాబాకు కలశాభిషేకం, ఉదయం పుష్పార్చన, సంస్థాన్ హారతి, ధునిపూజ, భజన కార్యక్రమం, మధ్యాహ్న హారతి, మధ్యాహ్నం మహాన్నధాన కార్యక్రమం, సాయంత్రం సామూహిక విష్ణు సహాస్ర నామ స్తోత్ర పారాయణం, అధ్యాత్మిక ఉట్టేపడే విధంగా కళాకారుల విన్యాసాలతో హాలియా పురవీధుల్లో అంగరంగవైభవంగా సాయినాథుని శోభయాత్ర , పల్లకి సేవ, రాత్రి బ్రాహ్మణ అశీర్వచనము, పవళింపు సేవ తదితర కార్యక్రరమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయిమందిరాన్ని పూలమాలలు, లైటింగ్‌లకు ముస్తాబు చేశారు. ఇట్టి కార్యక్రమానికి భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించాలని కోరారు. కార్యక్రమంలో అలయ ధర్మకర్త మిట్టపల్లి సుబ్బారావు, కార్యదర్శి బానోతు సక్రునాయక్, మిట్టపల్లి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ధరణి... రైతన్నకు వరం

**అన్నదాతలకు పారదర్శకంగా అందుతున్న సేవలు**
**మ్యుటేషన్, సక్సెషన్స్, ప్రొహిబిటెడ్,**
**జిపిఎ తదితర సమస్యలు మాయం**
**మీ సేవలో స్లాట్ బుక్ చేసుకున్న తేదిలో**
**రిజిస్ట్రేషన్, డాక్యుమెంట్ అందజేత**
**ధరణితో అవినీతికి చెక్**

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** ధరణి పోర్టల్ అన్నదాతలకు వరం... ఆన్‌లైన్ కావడంతో ఎలాంటి అవకతవకలు లేకుండా పక్కాగా భూ రికార్డుల నిర్వహణ జరుగుతున్నది. రికార్డుల్లో పేరు తప్పుగా రావడం... ఒకరి భూమి మరొకరి పేరు మీద నమోదు కావడం.. భూవిస్తీర్ణంలో తేడాలు వంటి ఎన్నో సమస్యలకు ధరణీతో పరిష్కారం లభిస్తుండడంతో వ్యవసాయ భూములకు భద్రత ఏర్పడింది. ధరణితో చకచకా పనులు పూర్తవుతుండడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ధరణి పోర్టల్‌తో భూ సమస్యలు సమసిపోతున్నాయి. అన్నదాతలు గతంలో మాదిరిగా దళారులను ఆశ్రయించాల్సిన అవసరం లేదు. అదనపు ఖర్చులేదు. పలుమార్లు తిరగాల్సిన పని లేకుండా పారదర్శకంగా సేవలందుతున్నాయి. అవినీతికి ఎలాంటి ఆస్కారం లేకుండా పోయింది. కలెక్టరేట్ మొదలుకొని ఆయా మండలాల తహశీల్దార్‌ల వరకు తమ లాగిన్‌కు వచ్చే ధరఖాస్తులను సత్వరమే పరిష్కరిస్తున్నారు. మ్యుటేషన్, సక్సెషన్స్, ఆధార్ సీడింగ్, జిపిఏ, ఆర్గనైజేషన్ పిపిబి, ప్రొహిబిటెడ్ జాబితా, పిసిబి లేకుండా సక్సెషన్ కోర్టు కేసుల ద్వారా పిసిబి తదితర దరఖాస్తులకు వెంటనే విముక్తి లభిస్తున్నది. మీ సేవలో స్లాట్ బుక్ చేసిన తేదిలో రిజిస్ట్రేషన్‌తో పాటు డాక్యుమెంట్ అన్నదాతలకు అందుతున్నది. జిల్లాలో గతేడాది డిసెంబర్ వరకు వివిధ రకాల దాదాపు 1,50,000 పైగా భూ సమస్యలకు ధరణితో పరిష్కారం లభించింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ విజయవంతంగా కొనసాగుతున్నది. భూ సమస్య ఎంత జఠిలమైనదైనా పరిష్కరిస్తుంది. జిల్లాలో భూసమస్యలు అనేకం ఉన్నప్పటికి 97 నుండి 98 శాతం వరకు అన్ని రకాల సమస్యలకు పరిష్కారం లభించింది. జిల్లాలో గత డిసెంబర్ వరకు వివిధ రకాల దాదాపు రెండు లక్షలు భూ సమస్యలు ఉన్నాయి. ఆ సమస్యలన్నింటిని ధరణి వేదికగా పరిష్కారం చూపింది. కాగా జిల్లాలో పలు రకాల భూ సమస్యలకు పరిష్కారం చూపుతూ ధరణి పోర్టల్ చెక్ పెడుతున్నది.

### ధరణి లేకుంటే... దారుణమే...

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయాన్ని నిలబెట్టే మహత్తర కృషిలో ముందడుగు ధరణి. నిరుపేద, నిరక్షరాస్య రైతాంగానికి తన భూమిపై పూర్తి సాధికారికమైన, చట్టబద్ధమైన భద్రత, భరోసా కల్పించే ప్రయత్నమిది. రైతుల కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడిన విజ్ఞానమిది. నిరుపేద రైతుల భూములకు రక్షణ కల్పించే ధరణి లేకుంటే బడుగులు, బలహీనుల భూములను తన్నుకుపోయే దుర్మార్గపు రోజులివి. ఇలాంటి వాటికి చెక్ పెట్టేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ సంరక్షణ చర్యల్లో భాగంగా ధరణి అనే వేదికను రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చింది. జిల్లాలో పేరుకుపోయిన భూ సమస్యలకు ఎప్పటికప్పుడు చెక్‌పెడుతూ ధరణే మా ధైర్యం అని నిరుపేద రైతులు గొంతెత్తి చెప్పుకునేలా నేడు ధరణి సాహసోపేతమైన పరిష్కార చర్యలను చేపడుతున్నది. జిల్లాలోని ఒక్కొక్క మండల రెవిన్యూ కార్యాలయంలో ముందు రైతులు పలు భూ సమస్యలతో వందలు, వేలాదిగా బారులు తీరుతున్నారు. ఎలాంటి భూ సమస్యలకైనా ధరణి ఇట్టే పరిష్కారం చూపడంతో రైతులు తెలంగాణ ప్రభుత్వం పని తీరును, ధరణి పోర్టల్‌ను కొనియాడుతున్నారు. ధరణి లేకుంటే దళారులు తమ నోట్లో మట్టి కొట్టేవారని పలువురు లబ్దిదారులు అభిప్రాయం చెబుతున్నారు.

### పైసా ఖర్చు లేకుండా ....

**రామకృష్ణ గౌడ్ (కాకుల కొండారం నల్లగొండ మండలం)**



భూముల సమస్యల పరిష్కారానికి సర్కార్ తెచ్చిన ధరణితో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. ఇంతకు ముందు పాసు బుక్కులో తప్పు ఒప్పులు సరిచేసుకునేందుకు తహశీల్దార్ కార్యాలయానికి పోతే పైసలు ఇచ్చిందాకా పనులు చేసేటోళ్ళు కాదు. పైసలు తీసుకున్న కూడా రోజులు తరబడి ఆఫీస్ చుట్టూ తిరగి ఇబ్బందులు పడ్డాం. రైతుల కష్టాలు తీర్చేందుకు కెసిఆర్ ధరణి ఇచ్చి ఎవరికి రూపాయి ఇచ్చే పనిలేకుండా అంతా ఆన్‌లైన్‌తో పని చేయించడం మంచి నిర్ణయం.

### మోసాలను అరికట్టొచ్చు....

**కొండ వెంకన్న (కంచనపల్లి నల్లగొండ మండలం)**



ధరణిపోర్టల్‌తో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. దళారులు ఇష్టా రీతిలో అమాయకులైన రైతులను చేస్తున్న మోసాలను అరికట్టేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ ధరణిని తీసుకొచ్చారు. దీంతో రైతుల భూమికి భద్రత ఏర్పడింది. గతంలో ఎవరి భూమి ఎవరి పేరు మీద ఉంటుందో అనే భయం ఉండేది. కానీ ప్రస్తుతం ధరణి వల్ల రైతులకు భయం లేదు.

### రైతులకు సత్వర సేవలు...

**దోమలపల్లి మల్లేష్ (అనంతారం నల్లగొండ మండలం)**



ధరణి పోర్టల్‌తో రైతన్నలకు సత్వర సేవలు అందుతున్నాయి. గతంలో రైతులు చాలా ఇబ్బందులు పడేవారు. సీఎం కెసిఆర్ తీసుకున్న నిర్ణయంతో రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతున్నది. ధరణి సేవలతో ఇదివరకు లాగా దళారీ వ్యవస్థకు తావివ్వకుండా ఫుల్‌స్టాప్ పడింది. దీంతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం దొరికింది. రిజిస్ట్రేషన్ చేసుకున్న 10 రోజుల్లోనే పట్టాపాస్ పుస్తకం ఇంటికే వస్తున్నది. ధరణి పోర్టల్‌ను ప్రవేశపెట్టి రైతుల సమస్యలు తీర్చుతున్న సిఎం కెసిఆర్ ధన్యవాదాలు

### నాణ్యమైన సేవలు...

**మందడి నాగార్జునరెడ్డి (నల్లగొండ తహశీల్దార్)**



భూ రిజిస్ట్రేషన్ల కోసం తహశీల్దార్ కార్యాలయానికి వచ్చే రైతులకు నాణ్యమైన సేవలు అందిస్తున్నాం. ధరణి నిబంధనలను పూర్తి చేసుకొని కార్యాలయానికి వచ్చే రైతులకు నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్వయ్యేలా సేవలు అందిస్తున్నాం. ఎలాంటి ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్లు అవుతున్నాయి. ధరణిలో ఎలాంటి సందేహాలు ఉన్నా వారికి అర్థమయ్యేలా వివరిస్తున్నాం.

## కృపాకర్ ఆధ్వర్యంలో రోగులకు సంవత్సరం పాటు అల్పాహారం పంపిణీ

*సూర్యాపేట, జూలై 2, ప్రభాతవార్త:*

సమాజంలో తన వంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో సంవత్సరం పాటు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు రోగులకు అల్పాహారం కార్యక్రమం నిర్వహించడం హర్షణీయమని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. గండూరి రామస్వామి జానకమ్మ, గండూరి సత్యనారాయణ, జోనాల జ్ఞాపకార్థం బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో సంవత్సరం పాటు నిర్వహించనున్న అల్పాహారం కార్యక్రమాన్ని



మంత్రి జగదీష్‌రెడ్డి ఆదివారం ఉదయం ప్రారంభించారు.

# ఖమ్మంలో కాంగ్రెస్ రాజకీయ విధానం ప్రకటించాలి

### ... బిసి సంక్షేమ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌గౌడ్

*దేవరకొండ,2జులై,ప్రభాతవార్త:*

ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగనున్న తెలంగాణ జనగర్జన సభకు హాజరవుతున్న పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కాంగ్రెస్‌పార్టీ బిసిల రాజకీయ విధానం ప్రకటించాలని బిసి సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బహిరంగలేఖ రాశారు. 6నెలల క్రితం అఖిల భారత కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం ఉదయపుర్‌లో జరిగిన చింతన్ శిభిర్‌లో ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో మూడు సీట్లను బలహీన వర్గాలకు కేటాయిస్తామని, జనాభాను అనుసరించి బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తానని చేసిన తీర్మానాన్ని తెలంగాణలోనూ అమలు చేస్తామని ప్రకటించాలని కోరారు. తెలంగాణలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు 90శాతానికిపైగా ఉన్నారని, రాష్ట్రంలో సామాజిక న్యాయం , రాజకీయ చైతన్యం ఎక్కువగా ఉందనే వాస్తవాన్ని గ్రహించి ఖమ్మం సభలో తమ రాజకీయ విధానాన్ని ప్రకటించాలన్నారు.

## పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎంపీపీ

*పెద్దవూర, జూలై 2 ప్రభాతవార్త:*



నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం పర్వేదుల గ్రామ ఎంపిటిసి శ్రీరాములు తండ్రి అకాల మరణంతో పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని పెద్దవూర ఎంపిపి చెన్ను అనురాధసుందర్‌రెడ్డి తెలియజేశారు. వారితో పాటు కెకెతండా సర్పంచ్ శంకర్‌నాయక్, బషీర్, బానావత్ శ్రీను, పర్వేదుల ఉపసర్పంచ్ బాబునాయక్, నరేష్‌నాయక్, అడ్వకేట్ జున్ని, రాము, సురేష్ తదితరులు ఉన్నారు.

## ఖమ్మం బయల్దేరిన కాంగ్రెస్ నాయకులు



*తిరుమలగిరి 02 ప్రభాతవార్త*

ఖమ్మంలో జరిగే జన గర్జన సభకు తిరుమలగిరి మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం తరలిలెళ్లారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వై.నరేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్ పిలుపు మేరకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లామని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సభతో కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వీరేష్, ఎంపిటిసి జమ్మిలాల్, అమరేందర్‌రెడ్డి, అబ్బాస్, వంశీ, మల్లయ్య, హాఫీజ్, లింగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫౌండేషన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

*త్రిపురార్లం,2జులై,ప్రభాతవార్త:*



మానవ సేవే మాధవ సేవ లక్ష్యంగా పనిచేస్తున్న బుసిరెడ్డి ఫౌండేషన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ నియోజకవర్గ సమన్వకర్త మండలి లింగయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆకస్మికంగా మృతి చెందిన వలసాని నాగరాజు బంధుమిత్రులకు దహనసంస్కారాల అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల, నిర్భాగ్యుల సేవే లక్ష్యంగా పనిచేస్తే ఫౌండేషన్ వారి జీవితాలలో వెలుగులు నింపాలనే లక్ష్యంతో పనిచేస్తుందని అన్నారు. ఫౌండేషన్ సేవల వినియోగం కోసం 9346534535ని సంప్రదించాలని అన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ


*త్రిపురారం,2జులై,ప్రభాతవార్త:*



మండల కేంద్రానికి చెందిన వలసాని నాగరాజు ఆదివారం గుండెపోటుతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని నిడమనూరు ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి పరామర్శించి ,కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎస్.కె.దస్తగిరి, వార్డు సభ్యులు వలసాని ఎల్లయ్య, నారాయణ, బురాన్, శ్రీనివాస్, అంజయ్య, తదితరులు ఉన్నారు. అదేవిదంగా స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి మృతుని కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి ,కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఆయన వెంట యూత్ మండల అధ్యక్షుడు పిబి. రవి, శ్రీనివాస్‌రెడ్డి భీమ్, తదితరులు ఉన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే


*తిరుమలగిరి 02 ప్రభాతవార్త*



మండల కేంద్రంలో శుభమస్తు ఫంక్షన్‌హాల్లో జరగుతున్న తిరుమలగిరి మున్సిపాల్టీ కో ఆప్షన్ మెంబర్ బత్తుల శ్రీధర్ కూతురు కుమారుడు నూతన వస్త్రాలంకరణానికి తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ హాజరై ఆశీర్వదించారు. ఆయన వెంట మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మెన్ రఘునందన్‌రెడ్డి, బత్తుల శ్రీను, శ్రీలత, నాయకులు పాలేపు చంద్రశేఖర్, వెంకన్న, శాతవాహనరావు, కందుకూరి లక్ష్మయ్య, రాముగౌడ్, నరోత్తంరెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఇంటింటి ప్రచారం

*చింతపల్లి,2జులై,ప్రభాతవార్త:*



మేరా బూత్ సబ్సే మజ్బూత్ కార్యక్రమంలో భాగంగా చింతపల్లి మండలంలోని గోడుకొండ్ల(మాల్) శక్తికేంద్ర ఇన్‌చార్జ్ కసాజు బ్రహ్మాచారి ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటికి బిజెపి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్ణాటకనుండి విచ్చేసిన పార్టీ విస్తారక్ రఘురామ్, మండల అధ్యక్షులు శివర్ల రమేష్‌యాదవ్‌లు పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ బూత్ అధ్యక్షులు తమ బూత్‌లలో బిజెపి పార్టీ బలోపేతం చేయాలని, అలాగే నరేంద్రమోడి 9ఏళ్ల పాలనలో బిజెపి సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరవేయాలని దశాదిశానిర్దేశం చేయడం జరిగిందన్నారు. శక్తి కేంద్రం ఇన్‌చార్జి, బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో గోడుకొండ్ల(మాల్) శక్తికేంద్ర పరిధిలోని1,2,3,4 బూత్‌లలో ఇంటింటికి బిజెపి కార్యక్రమం నిర్వహించి, మోడి పథకాలను వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహ ఇన్‌చార్జ్ తిరుపతిగౌడ్, సీనియర్ నాయకులు గొట్టే పర్వతాలు, కని గోవర్ధన్, సుమన్ నాయక్, బాల్‌రాజు, గోవిందరాజు, లక్ష్మణ్, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

## సిద్దయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

*త్రిపురారం,2జులై,ప్రభాతవార్త:*



మండలంలోని బొర్రాయిపాలెం గ్రామానికి చెందిన సీనియర్ ట్రాక్టర్ డ్రైవర్ మొండికత్తి సిద్ధయ్య ఇటీవల అనారోగ్యతో మృతి చెందడంతో బొర్రాయిపాలెం ట్రాక్టర్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 26వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుడి భార్య రమణమ్మకు దశదినకర్మ సందర్భంగా ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ నిరుపేద దళిత కుటుంబానికి చెందిన మృతుడు సిద్ధయ్య తాను నమ్మిన డ్రైవర్ వృత్తిని దైవంగా భావించి, అందరికీ తలలో నాలుకలా, కలివిడిగా ఉంటూ అందరి ఆధరాభిమానాలు పొందాడని, ఆయన మృతి బాధాకరమని అన్నారు. ఆయన కుటుంబానికి తమ వంతు సహాయంగా ఈ ఆర్థిక సహాయం అందజేసినట్లు వారు తెలిపారు. అదేవిదంగా గ్రామానికి చెందిన పెద్దబోయిన మొగులయ్య 50కెజిల బియ్యం ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు అనుముల కృష్ణ, నాగరాజు, సురేష్, వెంకటేశ్వర్లు, రవి, నరసయ్య, మధుయాదవ్, ధనుంజయ, గురువయ్య, కృష్ణ, సైదయ్య, తదితరులు ఉన్నారు.

## శ్రీరామకోటి గీతాయజ్ఞ కార్యక్రమం

*చింతపల్లి,2జులై,ప్రభాతవార్త:*

చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర నగర్ వూరె యాదయ్య ఫంక్షన్ హాల్‌లో 29వ శ్రీరామకోటి గీతాజ్ఞాన యజ్ఞం కార్యక్రమాన్ని వూరె జగన్ దివ్య ఆశీస్సులతో వారి కుటుంబ సభ్యులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా ఎంపిపి కొండూరి భవాని కుమార్, దేవరకొండ మాజి మున్సిపల్ చైర్మన్ వడ్త్యా దేవేందర్ నాయక్‌లు హాజరై మత్యుంజయ హోమంలో పాల్గొన్నారు. వూరె లక్ష్మణ్ కుటుంబ సభ్యులు వారిని ఘనంగా సన్మానించి మాట్లాడుతూ వూరె జగన్ 3వ సంసస్మరణ సందర్భంగా శ్రీరామకోటి సేవా సమితి ఆధ్వర్యంలో 29వ శ్రీరామకోటి గీతాజ్ఞాన యజ్ఞం కార్యక్రమాన్ని 3రోజులు వేదపండితులచే ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వూరె యాదయ్య, పార్వతమ్మ, ధనలక్ష్మి-జగన్, లక్ష్మణ్-శ్రీదేవి, వెంకటేష్-సులోచన, శ్రీనివాస్-సుకన్య, సరిత-కృష్ణ, కొండా శోభ చంద్రశేఖర్, ఆలంపల్లి లలిత-శివ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జనగర్జన సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

తిరుమలగిరి సాగర్, జూలై 03, (ప్రభాతవార్త):

తిరుమలగిరి సాగర్ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఖమ్మంలో జరిగే కాంగ్రెస్ జన గర్జన సభకు ఆదివారం బయలుదేరారు. కాంగ్రెస్ జన గర్జన సభకు ముఖ్యఅతిథిగా ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ, జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే విచ్చేస్తున్న సందర్భంగా సభకు కాంగ్రెస్ మండల నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ సభకు తరలి వెళ్లిన వారిలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శౌరీనాయక్, బిచ్చాలునాయక్, ఉప సర్పంచ్ మునినాయక్, నాగేందర్‌నాయక్, దేవుజనాయక్, బొమ్ము సాయినాయుడు, పాండు, రంగా, దస్రునాయక్, శ్రీనునాయక్, హరినాయక్,



నాగనాయక్, లతీఫ్‌నాయక్, లచ్చునాయక్, రామారావునాయక్, వస్సి నాయక్, కుమార్‌నాయక్, బీమానాయక్, జబ్బార్‌నాయక్, బాలునాయక్ తదితరులు ఉన్నారు.

# ఉన్న ఊరు కన్న తల్లి

శాలిగౌరారం 02 (ప్రభాతవార్త

ఉన్న ఊరు కన్న తల్లి లాంటిదని కుషాయిగూడ ఏసిపి యాస వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఉట్కూరు గ్రామానికి చెందిన దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు వెంకటరెడ్డిని కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో పునర్నిర్మాణం చేయనున్న శివ ఆంజనేయ దేవాలయం నిర్మాణానికి తన వంతుగా సహాయం అందస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో దేవాలయంతో పాటు విద్యార్థులు చదువుకోవడం కోసం గ్రంథాలయం లాంటివి ఏర్పాటు చేసి గ్రామ యువకులను విద్యావంతులుగా చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ



నిర్మాణ కమిటీ అధ్యక్షులు రంగు ముత్యంరాజు, ప్రధాన కార్యదర్శి కొత్తోజు బ్రహ్మచారి, కోశాధికారి గుండ్ల శ్రీనివాస్, కమిటీ సభ్యులు రంగు జానయ్య, అన్నెబోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్ నూతన కమిటీల ఎన్నిక

నాగారం 02 (ప్రభాతవార్త

నాగారం మండలంలోని డి.కొత్తపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలైన యూత్ కాంగ్రెస్ కమిటీలను ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దందోలు రాజు, ఉపాధ్యక్షులు గుండెబోయిన మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గైగుళ్ల నవీన్, కోశాధికారి జాటోత్ కలింగర్, కార్యదర్శి మొదల మధు, సోషల్ మీడియా కన్వీనర్‌గా దేవరకొండ మహేష్‌లను ఎన్నుకున్నారు. ఎన్‌ఎస్‌యుఐ నూతన కమిటీ అధ్యక్షులుగా మోదాల విజయ్, ఉపాధ్యక్షులుగా పడిశాల రఘు, వర్కింగ్ ప్రెసిడెంట్ పెరుమల్ల స్రుజన్, కార్యదర్శి గైగుల్ల సైదులు, కోశాధికారి అనిల్‌నాయక్, సోషల్ మీడియా ఇన్‌చార్జి రావుల ఉమేష్‌లను నూతన గ్రామ కమిటీలను కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండం మల్లేష్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ



అధ్యక్షుడు గైగుల్ల నాగయ్య, దేవరకొండ మల్లయ్య, కాసం భిక్షం, సంపేట యాకయ్య, వెంకటనర్సు, ప్రకాష్, అంజయ్య, కిరణ్, సురేందర్, నరేందర్, సతీష్, గిరి, వెంకన్న, నవీన్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీని పరామర్శించిన పాత్రికేయులు

పెన్‌పహాడ్, జూలై 2, (ప్రభాతవార్త):

మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు నెమ్మాది బిక్షం వేదమ కాలుకు కొంక్కి నరంతెగి ఇబ్బంది పడుతుండగా శనివారం సూర్యాపేట శివ జ్యోతి ఆసుపత్రిలో డాక్టర్ రమేష్ నాయక్ శాస్త్ర చికిత్స నిర్వహించగా ఆదివారం మండల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయ బృందం సభ్యులు ఎంపీపీని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన యోగ క్షేమాలను అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఒగ్గు సోమన్న, గౌరవ అధ్యక్షులు దనియాకుల వెంకటేశ్వర్లు, గౌరవ సలహా దారులు చలిగంటి పుల్లయ్య, చట్టు వెంకటేశ్వర్లు, సభ్యులు తుమ్మకొమ్మ సంజయ్, మచ్చ మహేష్, మీసాల నాగయ్య, నస్పెపంగా నవీన్, బొల్లికొండ వీరస్వామి, గంగారపు



హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీని పరామర్శించిన మంత్రి త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష

పెన్‌పహాడ్, జూలై 2, (ప్రభాతవార్త):

మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు నెమ్మాది బిక్షం సూర్యాపేట శివజ్యోతి ఆర్థోపెటిక్ హాస్పటల్‌లో శనివారం సాయంత్రం ఎడమ కాలుకు తెగిన కొంక్కి నరానికి డాక్టర్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో శాస్త్ర చికిత్స నిర్వహించగా ఎంపీపీని ఆదివారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి స్థానిక శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆసుపత్రి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. బిక్షం త్వరగా కొలుకొనేలా వైద్యం అందించాలని డాక్టర్ రమేష్ నాయక్ సూచించారు. ఎంపీపీని పరామర్శించిన వారిలో నాయకులు నంద్యాల దయాకర్ రెడ్డి, మామిడి అంజయ్య, జీడీ బిక్షం, వెన్న సీతారాంరెడ్డి, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, అనంతుల



శ్రీనివాస్‌గౌడ్, గంగారపు శ్రీనివాస్, నీలాల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

అడ్డగూడూరు 02 (ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన వేముల ఎల్లమ్మ అనారోగ్యంతో ఇటీవల మరణించడంతో ఆదివారం వారి కుటుంబానికి బాలెంల సైదులు రూ.5 వేల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో కురాకుల యాదగిరి, తుప్పతి బీరప్ప, రాములు, పవన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం

శాలిగౌరారం 02 (ప్రభాతవార్త



శాలిగౌరారం లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షుడిగా మండలంలోని గురజాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మారం వేణుగోపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా దునక వెంకన్న, చామల మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బచ్చు ఆంజనేయులు, కోశాధికారి గుండ్ల రాంమూర్తి, మహిళా కో ఆర్డినేటర్ యారాల పద్మ, జిఎంటి కో ఆర్డినేటర్ సత్యనారాయణను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, జోన్ ఛైర్మెన్ శంబులింగారెడ్డి, పెద శ్రీనివాస్, రాంరెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

# ఖమ్మం జనగర్జన సభకు తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



ఆత్మకూర్‌ఎస్, జూలై 2, (ప్రభాతవార్త):

ఖమ్మం జిల్లా కేంద్రంలో జరుగు తెలంగాణ జన గర్జన కాంగ్రెస్ పార్టీ మహాసభకు ఆదివారం ఆత్మకూర్ మండలంలోని గ్రామాల నుండి భారీగా తరలివెళ్లారు. పార్టీ అధ్యక్షులు కందాల వెంకటరెడ్డి, తుమ్మల పెన్‌పహాడ్ సర్పంచ్ ఎల్లాచారి మిడతనపల్లి సర్పంచ్ మంగమ్మ ఉపేందర్‌రెడ్డి ముక్కుడుదేవులపల్లి సర్పంచ్ మనిషా, మదు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు మహాసభకు తరలివెళ్లారు.

# పైపు లీకేజీతో చేరిన మురికినీరు

ఆత్మకూర్‌ఎస్, జూలై 2, (ప్రభాతవార్త):



మండల పరిధిలోని గట్టికల్ గ్రామంలో తాగు నీటిని అందించే ట్యాంకు వద్ద పైపులైను లీకై నీరు ఏర్పడుతుంది. గత నాలుగు రోజులు ఈ పైపులైను లీకైన మురికి నీటిని గ్రామంలోని అన్ని ఇళ్లకు సరపరా అవుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ట్యాంక్ నుండి గ్రామానికి వెళ్లే నీటి పైపులైను లీకై అక్కడే ఉన్న బురద నీరు అదే పైపులైన్ ద్వారా గ్రామంలోని ఇళ్లకు సరపరా అవుతుందని ఈ మురికి నీరే అన్ని ఇండ్లకు రావడంతో ఆ నీటినే ఉపయోగించాల్సి వస్తుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వెంటనే అధికారులు లీకేజీ మరమ్మతులు చేపట్టిన నివారణ చర్య చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# గురుపౌర్ణమి మహోత్సవంకు భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలి

ఆలేరు, జూలై 2, ప్రభాతవార్త:

శిరిడి సాయిబాబా మందిరంలో జరిగే గురుపౌర్ణమి మహోత్సవంకు భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని శిరిడి సాయిబాబా ట్రస్ట్ చైర్మన్ సముద్రాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం ఓ ప్రకటన ద్వారా ఈ సందర్భంగా తెలుపుతూ ఆలేరు పట్టణ కేంద్రంలో స్తానిక శిరిడి సాయిబాబా ఆలయంలో సోమవారం రోజు గురుపౌర్ణమి మహోత్సవం సందర్భంగా ఉన్న శ్రీ షిర్డీ సాయిబాబా మందిరం నందు సాయిబాబా వారికి భక్తిశ్రద్దలతో అత్యంత వైబవంగా గురుపౌర్ణమి మహోత్సవం జరుపబడునన్ని, స్వామివారికి భక్తులకే అనేక పూజలు, నిర్వహించబడునాని అదిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ చైర్మన్ కామిటికారి అశోక్, ప్రధాన కార్యదర్శి లు ఐడియా శ్రీనివాస్, పడిగేల రాజు, షిర్డీ సాయిబాబా, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



# పోరెడ్డి శ్రీనివాస్ ఘనంగా సన్మానం

ఆలేరు, జూలై 2, ప్రభాతవార్త:

ఆలేరు మున్సిపల్ పరిదిలో ఇటీవల నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్గా పోరెడ్డి శ్రీనివాస్కు పదవి దక్కడంతో ఆదివారం రోజున స్తానిక పొన్నూరు కాపు సంఘం భవనంలో మున్నూరు కాపు సంఘం అద్యక్షులు ఎలుగల స్వామి ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించి సన్మానం చేశారు.



# ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించిన కామ్రేడ్ కోలా శంకరన్న:

ఆలేరు, జూలై 2, ప్రభాతవార్త:

బలమైన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించడంలో కామ్రేడ్ కోలా శంకరన్న ఆదర్శవంతమైన పాత్రను పోషించాడని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బేజాడి కుమార్ కొనియాడారు. ఆదివారం కామ్రేడ్ కోలా శంకరన్న 33వ, వర్ధంతి సభను కొలనుపాకలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు చిరబోయిన రాజయ్య జండాను ఎగురవేశారు. కామ్రేడ్ కోలా శంకరన్న చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా విప్లవ జోహార్లు తెలపడం తెలిపారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ కామ్రేడ్ కోలా శంకరన్న విద్యార్థులను తమ సమస్యల పరిష్కారం కొరకు సాగిన ఉద్యమం వరకే పరిమితం చేయకుండా, విద్య సామాజిక అంతరాలను అంతరాలను అదిగమించే విదంగా ఉండాలని, ఉపాది, ఉద్యగ అవకాశాలు కల్పించేది గానే కాకుండా, విద్య సమాజానికి, ప్రజలకు ఉపయోగపడేదిగా ఉండాలని ఉపదేశించాడని, విద్యార్థులు ప్రజల్లో బాగమై, బారమైన విడమర్చి చెప్పిన కామ్రేడ్ కోలా శంకరయ్య అది శాస్త్రీయ



విద్యతోనే సాద్యమని శాస్త్రీయ విద్యను సాదించడానికి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ చైతన్య పరిచాడని కేంద్రం, రాష్ట్రంలో ఉన్న ఆర్ఎస్ఎస్ బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలను అన్ని రకాలుగా మోసం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మడి అంజయ్య, చిరబోయిన కొమురయ్య, వంగాల నర్సింహారెడ్డి, దడిగే కృష్ణ, ఆర్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల ఆరోగ్యానికి భరోసా సీఎం ఆర్ఎఫ్: పుట్ట మల్లేష్

ఆలేరు, జూలై 2, ప్రభాతవార్త:



నిరుపేదల ఆరోగ్యానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా భరోసా కల్పిస్తుందని ఆలేరు బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ అన్నారు. ఆదివారం స్థానిక మున్సిపల్ పరిదిలోని వివిధ వార్డులలో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అద్యక్షులు మొరిగాడి వెంకటేష్, మాజీ సర్పంచ్ చింతకింది మురళి, ఆడెపు బాలస్వామి, ఆర్టీఏ మెంబర్ పంతం కృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, ప్రదాన కార్యదర్శి దయ్యాల సంపత్, కృష్ణ, కోనాపురం నాగరాజు, మహేందర్, ఎండీ ఫయాజ్, వినయ్, మాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో గిరిజన తండాలలో సిపిఆర్పై ఉచిత అవగాహన

పెద్దవూర, జూలై 2 ప్రభాతవార్త:

పెద్దవూర మండలం పొట్టేవానితండా, నాయనవానికుంటతండాలో ఏకే ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో గిరిజనులకు హైద్రాబాద్లోని కూకట్పల్లిలోని ఓమిని హాస్పిటల్ డాక్టర్ వారి టీం చే గుండెపోటు వచ్చినప్పుడు సిపిఆర్ ప్రథమ చికిత్స ద్వారా మనిషి ప్రాణాలు ఏలా రక్షించుకోవచు ౘ అనే దానిపై సిపిఆర్ ఉచిత అవగాహన సదస్సును థెరపిస్ట్ అన్నెపాక రవికుమార్, కట్టెబోయిన విశాల్ ప్రజలకు మెలకువలు వివరించి తిరిగి వారిచే చేయించడం జరిగినది. ఈ సందర్భంగా తండా ప్రజలు ఈ కార్యక్రమం ద్వారా ఆకస్మికంగా ఎవరికయినా మన కళ్ల ముందు గుండెపోటు వచ్చినట్లయితే మాకు కల్పించిన ఈ అవగాహన కార్యక్రమం ద్వారా మనిషి ప్రాణాలు నిలబెట్టడానికి తోడ్పాటును అందిస్తుందని తెలియజేసి, ఇలాంటి ప్రజలకు ఉపయోగపడే వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్కుమార్ సేవలను అభినందించారు. ఈ



కార్యక్రమంలో ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్కుమార్, డాక్టర్స్ బృందం, బిఆర్ఎస్ నాయకులు రమావత్ నరేష్నాయక్, వార్డు మెంబర్ బాలునాయక్, సరమాన్ నాయక్, వినోద్నాయక్, గ్రామపెద్దలు, యువత, ఫౌండేషన్ సభ్యులు మన్నెం కోటి, మేకల శివ, అనిల్, శేఖర్గౌడ్ పాల్గొన్నారు.

# భాజపాతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం: హరిశంకర్గౌడ్

ఆలేరు, జూలై 2, ప్రభాతవార్త:



భాజపాతోనే తెలంగాణ అభివృద్ధి సాద్యం అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సబ్యులు సుదాగాని హరిశంకర్గౌడ్ అన్నారు. ఆదివారం రోజున స్థానిక ఆలేరు మండల కేంద్రంలో టంగుటూరు గ్రామంలో బూత్ నెంబర్ 192, 193 మహాజన్ సంపర్క్ అబినయ్ కార్యక్రమంలో బాగంగా ఇంటింటి బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రదాని నరేంద్ర మోడీ అభివృద్ధి చేస్తున్న సంక్షేమ పథకాలు గడపగడపకు వివరించాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అద్యక్షులు దూసరి రాఘవేంద్రగౌడ్, బూత్ అద్యక్షులు జులపు సురేందర్రెడ్డిడ, చింతకింది నాగరాజు, మహిళా మోర్చా నాయకులు జాలపు వనజరెడ్డి, నాయకులు పన్నీటి రవీందర్రెడ్డి, కట్ట అమరేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జనగర్జన మహాసభకు భారీగా తరలివెళ్ళిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

కేతేపల్లి,జులై 2, ప్రభాతవార్త :

ఖమ్మం జనగర్జన మహాసభకు తరలి వెళ్ళిన నకిరేకల్ నియోజకవర్గ ముస్లిం మైనార్టీ నాయకులు రాహుల్ గాంధీ సమక్షంలో మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్రెడ్డి కాంగ్రెస్పార్టీలో చేరుతున్నారు. సిఎల్పి నాయకులు మల్లు భట్టి విక్రమార్క 1300 కిలోమీటర్ల పాదయాత్ర ముగిసిన సందర్భంగా రాహుల్ గాంధీ సన్మానించడం జరుగును వందల వాహనాలలో తరలి వెళ్ళిన నాయకులు కార్యకర్తలు భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ఆధ్వర్యంలో వేద శ్రీధర్ కుమార్ నాయకత్వంలో తరళి వెళ్ళినారు. టిపిసిసి మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎండి యూసుఫ్జానీ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్కె ఇబ్రహీం అయ్యో మజీద్



సదర్,ఎస్కె కరీంసాబ్ మైనార్టీ యూత్ ఎస్కె అన్వర్, ఎస్కె. సయ్యద్ సలీం పాషా తదితరులు పాల్గొన్నారు.

# యూత్ అధ్యక్షుడి నియామకం

మోతె, జూలై 2, ప్రభాతవార్త:

మండలంలోని సిరికొండలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో టీపీసీసీ కిసాన్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసుదన్రెడ్డి, కోదాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గునగంటి నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో సిరికొండ గ్రామ యూత్ కాంగ్రెస్ అద్యక్షుడిగా బొర్ర వెంకటేష్ను నియామకం చేసినట్టుగా ప్రకటించారు. ఈ సందర్భంగా బొర్ర వెంకటేస్ మాట్లాడుతూ నా నియమకానికి సహకరించిన పెద్దలందరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరికొండ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు నందిగామ కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు యట సైదులు, సీనియర్ నాయకులు కొప్పరాజు బాబు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చేనేతలు, హస్తకళలు శ్రమైక్య జీవనసౌందర్యానికి ప్రతీకలుభూపాల్రెడ్డి

నల్లగొండ కల్చరల్, జులై 2, ప్రభాతవార్త :

దేశ సంస్కృతిలో అంతర్భాగమైన చేనేతలు, హస్తకళలు శ్రమైక్య జీవనసౌందర్యానికి ప్రతీకలని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని టిటిడి కళ్యాణ మండపంలో కళాభారతి చేనేత హస్తకళ మేళ ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కలను ప్రోత్సహిస్తూ చేనేతకార్మికులను ఆదుకుంటుందని పేర్కొన్నారు. హస్తకలను ఆదరిద్దామని చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలన్నారు. కళాభారతి అధ్యక్షులు జెల్లా సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 2వ తేది నుండి 19వ తేది వరకు ఈ హస్తకళ చేనేత జాబ్మేళా కొనసాగుతుందని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని



కోరారు. నెలలో పోచంపల్లి జైపూర్ డ్రెస్ మెటీరియల్స్, కొండపల్లి బొమ్మలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కౌన్సిలర్లు కళాభారతి సహాయ కార్యదర్శి శనిగరం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేటలో తెలంగాణ రాష్ట్ర ఆల్ సీనియర్ సిటిజన్స్ సమావేశం

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేటలో తెలంగాణ రాష్ట్ర ఆల్ సీనియర్ సిటిజన్ మండల స్థాయి సమావేశం జరిగింది. రాజాపేట హై స్కూల్‌లో జరిగిన ఈ సమావేశం అధ్యక్షులు బల్ల దామోదర్ ఆధ్వర్యంలో జరిగింది. జిల్లా అధ్యక్షులు శెట్టి బాలయ్య, ప్రధాన కార్యదర్శి ఎర్రగుంట వెంకటేశ్వర్లు పాల్గొని సీనియర్ సిటిజన్స్ సమస్యలు, చట్టముల గురించి వివరంగా చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు రాపోలు రామచంద్రరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉపేందర్‌రెడ్డి, బీర్రు సుదర్శన్, అంజయ్య, దామోదర్, గోవర్ధన్ రెడ్డి, బంగారు రెడ్డి, లక్ష్మయ్య, జై.రాములు, ప్రధానోపాధ్యాయులు బూర్గు మహేందర్‌రెడ్డి, సభ్యులు 30 మంది పాల్గొన్నారు. అనంతరం మండల శాఖ ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షులుగా బల్ల దామోదర్, ఉపాధ్యక్షులు మిట్ట వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా బీర్రు సుదర్శన్, సయంక్తు కార్యదర్శి జెల్ల రాములు, కోశాధికారి బోగ జ్ఞానేందర్, గౌరవ సలహాదారు ఎడ్ల బంగారు రెడ్డి, సభ్యులుగా అంకతి సుదర్శన్, ఎక్కలదేవి లక్ష్మయ్య, సందిల దామోదర్, చిన్నం చంద్రశేఖర్, బొమ్మగాని వీరస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తమ పదవులకు పూర్తి న్యాయం చేస్తామని బల్ల దామోదర్‌తో సహా అందరూ హామీ ఇచ్చారు. ఎన్నుకున్నందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రైవేటు విద్యాసంస్థలపై చర్య తీసుకోవాలని విద్యాశాఖ మంత్రికి ఫిర్యాదు

**రాజాపేట ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, సబిత ఇంద్రారెడ్డిని ఆదివారం ఇంజ మహేష్ మాదిగ కలిశారు. హైదరాబాదులో క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డిని రాజాపేట మండల ఎంఈ, ఎఫ్ కన్వీనర్ ఇంజ మహేష్ మాదిగ మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా మాట్లాడారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో అధిక ఫీజులు, వసూలు చేస్తున్న ప్రైవేటు స్కూలు కాలేజీలపై చర్య తీసుకోవాలని, తెలిపి యాదాద్రి లక్ష్మీనరసింహాస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు మంచాల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జనగర్జన సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

**కొండమల్లేపల్లి, జూలై 2 ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ సిఎల్‌పి నేత భట్టివిక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సందర్భంగా ఆదివారం ఖమ్మంలో నిర్వహించిన తెలంగాణ జనగర్జన సభకు ఎంపిపి దూదిపాల రేఖాశ్రీధర్ రెడ్డి సూచనల మేరకు వైస్‌ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పెద్దఎత్తున కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తరలివెళ్లారు. సభకు వెళ్లిన వారిలో చెన్నారం ఎంపిటిసి రమావత్ జగన్ నాయక్; గుమ్మడవెల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు మిద్దె యాదయ్య, శ్రీనివాస్, బద్యానాయక్, రమేష్ నాయక్, తుకారాం, విఠల్, శ్రీకాంతచారి, పాషా, అదిరాల రమేష్, శివ, అనిల్, శ్రీనివాస్, కృష్ణయ్య, అంజి, శ్రీనివాస్ కార్యకర్తలు ఉన్నారు.

# కోలాహలంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**నకిరేకల్, జూలై 02 ప్రభాతవార్త :**



నకిరేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001 సంవత్సర పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి గురువులను ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థులంతా ఒక్కచోటకు చేరి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గట్టు లక్ష్మికాంత్, వంటెపాక నగేష్, అబ్బగోని శ్రీనివాస్, మాదగోని కృష్ణ, దేవులపల్లి నరేందర్ తదితరులు ఉన్నారు.

# నూతన పైప్‌లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**హాలియా, ప్రభాతవార్త. జూలై 2:**



హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు అలనీగర్‌లో ఎమ్మెల్యే నోముల భగత్ సీడీపీ నిధులు 2 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే నూతన పైపన్‌లైన్ నిర్మాణ పనులను రాష్ట్ర మాజీ అప్కాబ్‌చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి అదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా సీఎం కేఈసఅర్‌నేతృత్వంలో ఎమ్మెల్యే నోముల భగత్ హాలియా మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాఈజ మార్కెట్ చైర్మన్ యడవల్లి మహేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, చెరుపల్లి ముత్యాలు, చాపల సైదులు, అక్బర్‌ఖాన్, అవుల సైదులు, నాయకుడుల నాదెండ్ల వెంకటేశ్వర్లు, మహాబూబ్ అలీ, అన్వర్‌ఖానీ, అంజాద్‌ఖాన్, పిట్టల ప్రీను, యాకూబ్, వజ్జ కొండల్, హబీబ్, మహాబూబ్ అలీ, సర్వర్, మర్రి మధు, జావీద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# పూసల కుల సంఘానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా కేంద్రంలో పూసల కుల సంఘానికి స్థలం కేటాయించాలని కోరుతూ ఆదివారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌కు జిల్లా పూసల కుల సంఘం నాయకులు వినతిపత్రం అందించారు. జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కలిసి వినతి పత్రం అందజేశారు. అలాగే భారతీయ జీవిత భీమా ఏజెంట్ల సమాఖ్య నాయకులు కూడా జిల్లా కేంద్రంలో సంఘ భవనానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేను కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ స్థలం కేటాయించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూసల సంఘం కుల పెద్దలు సభ్యులు ఉన్నారు.

# బిజెపి బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశం

**కొండమల్లేపల్లి, జూలై 2 ప్రభాతవార్త**



మేరా బూత్ సబ్జేజ మజ్బూత్‌లో భాగంగా భారతీయ జనతాపార్టీ కేంద్ర కమిటీ ఆదేశాల మేరకు పోలింగ్ బూత్ కమిటీల వారీగా పరిశీలనకై కొండమల్లెల్లి మండలానికి నియమించిన స్వల్పకాలిక విస్తారక్ రాజేష్ ఆదివారం కొండమల్లేపల్లి మ ండల అధ్యక్షులు బొడిగె సాంబశివగౌడ్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో విస్తారక్ రాజేష్ మాట్లాడుతూ 9సంవత్సరాల ప్రధాని నరేంద్ర మోడీ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వివరించారు. అనంతరం రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బూత్ స్థాయిలో ఎలా పనిచేయాలనేది శక్తి కేంద్ర ఇంచార్జిలకు, బూత్ అధ్యక్షులకు వివరించారు. అనంతరం శక్తి కేంద్ర ఇంచార్జిలు, బూత్ అధ్యక్షుల వివరాలు అడిగి తెలుసుకొని కొండమల్లేపల్లి మండలశక్తి కేంద్రం ఇంచార్జిలు బోడి అంజియాదవ్, భూతరాజు భరత్ ఆధ్వర్యంలో బూత్ నంబర్ 109, 110, 111, 112, 113, 114పాత ఊరు, దుర్గనగర్ కాలనీ బూతులలో బూత్ అధ్యక్షులతో కలిసి బూతుల్లో ఓటర్లకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను తెలుపుతూ వారి చరవాణి ద్వారా 9090902024 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇప్పించి వారిని బిజెపిలో ప్రాథమిక సభ్యులుగా చేర్చడం జరిగింది. ఈకార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పేర్ల జితేందర్, యువ మోర్చా సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ నెల్లికంటి గోపి, నేతాళ్ల భరత్, బూత్ అధ్యక్షులు పసునూరి నాగాచారి, బూతరాజు నాగరాజు, కార్తీక్, చందు, మధు, సన్నీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు మెరుగైన శిక్షణ అందించే లక్ష్యంతో పౌండేషన్ పని చేస్తుంది

**హాలియా, ప్రభాతవార్త. జూలై 2:**




ఉపాధ్యాయులకు మెరుగైన శిక్షణ అందిస్తూ వారి ద్వారా విద్యార్థులకు మెరుగైన భోదన చేయించే లక్ష్యంతో పల్‌రెడ్డి పౌండేషన్ పని చేస్తుందని చైర్మన్ శాంతిపాల్‌రెడ్డి అన్నారు. అదివారం పౌండేషన్ ఏర్పాటు చేసి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా పల్‌టెక్ సాప్ట్‌వేర్ కంపెనీ భాగస్వామ్యంతో నూతన అభ్యాసకులను నియమించారు. ఈసందర్భంగా విద్యార్థులకు ఉచిత బోధన కార్యక్రమం అందించేందుకు గాను అభ్యాసకులను నియమించామని విద్యార్థులు ఉపయోగించుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పౌండేషన్ డైరెక్టర్లు యాదగిరిరెడ్డి, నర్సింమారెడ్డి, కోగర్డినేటర్లు రమేష్‌రెడ్డి, శేఖర్, రిజ్వానాబాబా, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరికపై అభినందనలు తెలిపిన స్వామి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ధర్మపురి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు గజ్జెల స్వామి సన్మానించి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా అభినందనలు తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ జనగర్జన సభకు అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ సమక్షంలో ఆదివారం పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పెద్ద ఎత్తున తన భారీ అనుచరులతో కాంగ్రెస్ పార్టీ చేరి తెలంగాణలో పార్టీకి మరింత బలాన్ని ఇచ్చారని స్వామి కాంగ్రెస్ సభకు హాజరై స్వయంగా శ్రీనివాస్‌రెడ్డిని కలిసి అభినందించారు. స్వామి వెంట అయితరవేణి కొమురయ్య, నందిరెడ్డి, గొల్లపల్లి సంతోష్ తదితరులున్నారు.

# నేడు సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు

నాగార్జునసాగర్, జూలై 2, (ప్రభాతవార్త):
ఫైలాన్ కాలనీలోని సాయిబాబా మందిరంలో సోమవారం గురు పౌర్ణమి వేడుకలను పురస్కరించుకొని సాయిబాబా మందిరాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా సాయిబాబా మందిరం అర్చకులు పోచంబోట్ల శంకర్‌శర్మ మాట్లాడుతూ గురుపౌర్ణమిని పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. తెల్లవారుజామున నాలుగు గంటలకు ఓంకార ఆరాధనతో స్వామి వారి కార్యక్రమాలు ప్రారంభమై స్వామి వారికి అభిషేకాలు, సామూహిక వ్రతాలు,



ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం అన్నప్రసాద కార్యక్రమం ఉన్నట్లు ఆయన తెలిపారు.

# మానవత్వం చాటుకున్న శ్రీనివాస్ రెడ్డి

నార్కట్‌పల్లి, జూలై 2 (ప్రభాతవార్త)
మండలంలో ఆపదలో ఉన్నవారికి ఎల్లవేళలా నేనున్నానంటూ ముందుకు వచ్చే జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు నార్కట్‌పల్లి ఎంపిటిసి-3 పాశం శ్రీనివాస్ రెడ్డి మరోమారు మానవత్వాన్ని చాటుకున్నారు.ఇటీవలి మండల కేంద్రానికి చెందిన జాఫర్ భాయ్ అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఐతరాజు వెంకన్న, జిల్లా చిన్న, తొగురవెల్లి నాగరాజు, సైదబోయిన ప్రసాద్, పెద్దింటి అనిల్ రెడ్డి, రెడ్డివల్లి వెంకన్న, మందడి సంజీవ, బందారపు సాయి రెడ్డి, ప్రజ్ఞాపురం అశోక్,



అఖిల్, మహేష్, అంజి, సత్తి, శ్రవణ్, శంకర్ , గణేష్, మచ్చగిరి, మోయిన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ధర్నాను జయప్రదం చేయండి

నార్కట్‌పల్లి, జూలై 2 (ప్రభాతవార్త)
ఇళ్ళు లేని నిరుపేదలకు ఇండ్లు కట్టివ్వాలని ప్రజా సంఘాల ఐక్య పోరాట వేదిక ఆధ్వర్యంలో నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు పిలుపునిచ్చారు.ఆదివారం మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో ఇల్లులేని పేదలను కలిసి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రజక సంఘం జిల్లా అధ్యక్షుడు చెరుకు పెద్దులు మాట్లాడుతూ ప్రభుత్వం సర్వేలు చేసి మరీ ఇళ్ళ స్థలాల సేకరణ కోసం భూమిని గుర్తించి పల్లె ప్రకృతి వనాలు, మిషన్ భగీరథ ట్యాంకులు, రైతు వేదికలు, స్మశాన వాటికలు వంటివి నిర్మించారు కానీ పేదలకు నిలువ నీడ చూపడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.డబల్ బెడ్ రూం ఇళ్ళ పేరుతో ఇళ్ళ స్థలాల పంపిణీ జీఓను రద్దు చేసిన ప్రభుత్వం వెంటనే దానికి పునరుద్ధరించి ఇళ్ళ స్థలాలు కేటాయించాలని, అదే విధంగా గృహలక్ష్మి పథకంలో బిల్లులను వెంటనే చెల్లించాలలని డిమాండ్



చేశారు.ఇల్లులేని నిరుపేదలందరూ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో ప్రజాసంఘ నాయకులు కెవిపిఎస్ జిల్లా కమిటి సభ్యులు దండు రవి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి దండు నాగరాజు, ఐద్వా సంఘం నాయకులు కుమ్మరి పద్మ, దండు పద్మ, పుష్ప, లక్ష్మమ్మ, నరసమ్మ, ఈదమ్మ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆనాటి స్మృతులు మధురాతి మధురం ...

### -42 ఏండ్ల తరువాత కలుసుకున్న పూర్వవిద్యార్థులు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదగిరిగుట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1980 -81 సంవత్సరానికి చెందిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక సౌభాగ్య రిసార్ట్‌లో జరుపుకున్నారు. ముందుగా ఆనాటి ఉపాధ్యాయులైన రావి భద్రారెడ్డి, బస్వరావు, రాంచంద్రలి, ఎం.నర్సింహారెడ్డి, ముత్తయ్యలను ఘనంగా సన్మానించారు. 52 సంవత్సరాల తరువాతన కలుసుకోవడంతో ఆనాటి స్మృతులను నెమరవేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన దజవెల్లి రమేష్‌బాబు, తాద్క వెంకటేష్, సింభు వెంకటేష్, వానం బాలరాజు, వల్లెపాటి బాలయ్య, మిట్ట నర్సింగ్, దేవ అజకితన్, వీ.పద్మ, గోర్ల యశోద, కీసరి బాలరాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## విమాన గోపురం స్వర్ణ తాపడానినికి రూ.55,03,500ల విరాళం

### -స్వామి వారికి సమర్పించిన ఎమ్మెల్యే వివేకానంద

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారిని దేవస్థాన దివ్య విమాన గోపురం స్వర్ణ తాపడానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం తరుపున కే.పీ.వివేకానంద్‌గౌడ్ రూ.55,03,500ల విరాళంను మంత్రి మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరాం కృష్ణారావు సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన డీఈవో భాస్కర్, ఏఈవో రాంమోహన్, దేవస్థాన అధికారులు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీలలో విజేతగా జెన్కో టీం


నాగార్జునసాగర్, జూలై 2, (ప్రభాతవార్త):



నాగార్జున సాగర్ పోలీస్ శాఖ ఆదివారం ఫైలాన్‌కాలనీలోని కృష్ణా రిక్రియేషన్ క్లబ్‌లో నిర్వహించిన వాలీబాల్ పోటీలలో జెన్కో టీం విజేతగా నిలువగా ద్వితీయ స్థానంలో కృష్ణా రిక్రియేషన్ క్లబ్ టీం నిలిచింది. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ సిఐ బీసన్న, ఎస్ఐ సురేష్, ఎస్‌పిఎఫ్‌ఆర్ఐ భాస్కర్, నందికొండ మున్సిపల్ చైర్మన్ రఘువీర్, నందికొండ మున్సిపల్ చైర్మన్ సలహాదారు శరత్‌రెడ్డి, బీసి సంఘం నాయకులు శ్రీనివాస్, రామకృష్ణ, మంగుతా నాయక్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రహీంఖాన్‌కు మాతృవియోగం..పరామర్శించిన వేముల

నార్కట్‌పల్లి, జూలై 2 (ప్రభాతవార్త)
బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రహీంఖాన్‌కు మాతృవియోగం కలిగింది.అనారోగ్యం కారణంగా ఆయన మాతృమూర్తి అమీన్ బీ మృతి చెందగా ఆమెకు నివాళులు అర్పించి రహీంఖాన్‌ను పరామర్శించడానికి జిలాల , నియోజకవర్గ, మండల నాయకులు నార్కట్‌పల్లికి చేరుతున్నారు.ఆదివారం



నియోజకవర్గ మాజి శాసన సభ్యులు వేముల వీరేశం ఆదివారం ఆమె మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.నివాళులు అర్పించినవారిలో నాయకులు పుల్లెంల అచ్చాలు, రుద్రోజు శేఖర్, జెనిగె కనకయ్య, గడ్డం పశుపతి తదితరులు ఉన్నారు.

## మల్లేష్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే చిరుమర్తి

నార్కట్‌పల్లి, జూలై 2 (ప్రభాతవార్త)



ఇటీవలి ప్రమాదవశాత్తు మృతి చెందిన యేళ్ళ మల్లేష్ కుమారుడు శివ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ఆదివారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య.అందకుముందు ఆయన శివ చిత్రపటానికి నివాళులు అర్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మనోధైర్యాన్ని కలిగించారు.కార్యక్రమంలో ఎంపిటిసిలు మేకల రాజిరెడ్డి, పుల్లెంల ముత్తయ్య, దుబ్బాక శ్రీధర్, నాయకులు బొబ్బలి దేవేందర్, రమేశ్, సిరిపంగి స్వామి, రమేశ్, ఏళ్ళ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సాయిచంద్‌కు నివాళులు అర్పించిన ప్రజాప్రతినిధులు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :
ఇటీవల తెలంగాణ ఉద్యమ కారుడు మరియు ప్రముఖ గాయకుడు సాయిచంద్ హఠాన్మరణం చెందిన విషయం విధితమే. కాగా ఆదివారం సాయి చంద్ కుటుంబాన్ని శాసనసభ చైర్మన్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సురేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి



సునీతామహేందర్‌రెడ్డి పరామర్శించారు. సాయిచంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బీఆర్ఎస్ పార్టీ తరుపున ఎల్లప్పుడూ అండగా ఉంటాయని సాయిచంద్ కుటుంబానికి హామీ ఇచ్చారు.

# ముదిరాజుల ఐక్యత చాటాలి-రాగుల బలరం

బొమ్మలరామారం ప్రభాతవార్త:

రానున్న ఎన్నికల్లో ముదిరాజుల ఐక్యత చాటాలని బొమ్మలరామారం ముదిరాజ్ సంఘం అధ్యకులు రాగుల బలరాం అన్నారు. ఆదివారం మండలంలోని ఓం శివ ఫంకన్ హాల్‌లో ఏర్పాటు చేసిన నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆయన ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మాట్లాడుతూ.. పార్టీలు వేరైనా ముదిరాజులు గ్రామ, మండలంలో ఏకం కావాలని పిలుపునిచ్చారు. పార్టీలకు అతీతంగా సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నామని సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తమ ముదిరాజులను బీసీడీలుగా గుర్తిస్తున్న ఈ ప్రభుత్వాలు బీసీ ఏగా తమను గుర్తించాలని, ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తామని అన్నారు. నిరుపేదలైన ముదిరాజులా కోసం ఈ నూతన కమిటీ మండలంలో కొత్త కొన్ని కార్యక్రమాలు చేపట్టాలని కమిటీ నిర్ణయించిందని, దాంట్లో భాగంగా నిరుపేదలైన విద్యార్థులకు అక్షర జ్యోతి కింద అర్హులైన విద్యార్థులకు పై చదువుల నిమిత్తం ఆర్థిక సాయం చేస్తామని ఆయన అన్నారు. ముదిరాజుల్లో చనిపోయిన నిరుపేదలకు ఆర్థికసాయంగా రూ.5వేలు అంతిమయాత్రకు ఇస్తామని ఆయన అన్నారు. అనంతరం ప్రధాన కార్యదర్శి కుక్కదువ్వ గణేష్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉం ఈ బాధ్యత ఇ్చనందుకు ముదిరాజ్ కులస్థు కష్టనష్టాలను, సమస్యలను పరిష్కరించే విధంగా కొట్లాడుతానని



ఆయన అన్నారు. అనంతరం కమిటీలో ఉన్న మెంబర్లకు ప్రమాణ స్వీకారం చేయిం నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ పాశం సంజయ్‌బాబు ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాథ్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి వెంట నరసింహా ముదిరాజ్, ముదిరాజ్ నాయకులు బోనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, వైస్ ఎంపీపీ గొడుగు శోభా చంద్రమౌళి, నాయకులు దండు యాదగిరి, సత్యనారాయణ, రవిశంకర్, పండు ప్రభాకర్, పండుగ ఝాన్సీ, వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి స్పోర్ట్స్ లవర్స్ యూత్ ఆర్థిక సహాయం

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :




ఆత్మకూరు(ఎం) మండలం కూరెళ్ళ గ్రామంలో స్పోర్ట్స్ లవర్స్ యూత్ ఆధ్వర్యంలో బండారు గోపి ˊమరణించినందుకు గాను ఆ యూత్ ఆధ్వర్యంలో రూ.6వేల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు మెంబర్ అచింతల అహల్య భిక్షపతి, ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు సోమనబోయిన నరసింహా, యూత్ సభ్యులు వడ్డేపల్లి సాయికుమార్, కందుల సంతోష్, సోమనబోయిన విజయ్, గుండ సోమప్ప, మారుపాక లోకేష్, వడ్డబోయిన అమర్నాథ్, సుధగాని కమల్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు వెంకటయ్యకు నివాళులు అర్పించిన సీపీఐ నాయకులు

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

ఆత్మకూరు మండలంలోని పల్లెర్ల గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) సభ్యుడు ఉప్పరపోయిన వెంకటయ్య శనివారం మరణించడంతో ఆదివారం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు మరణించిన వెంకటయ్య భౌతిక భౌతికకాయానికి నివాళులు అర్పించారు. ముత్యాల వెంకట మండల కార్యదర్శి జల్లి రాములు, మండల సహాయ కార్యదర్శి వెంకటేష్, మండల కార్యవర్గ సభ్యులు సోలిపురం లింగారెడ్డి, గుర్రం రాజమణి, శాఖ కార్యదర్శి అంబోజు రాములు, గోపనపోయిన గోపాలు, కంబాలపల్లి ఐలయ్య, కిష్టయ్య, నిమ్మరెడ్డి లింగారెడ్డి, వస్తువుల ఎల్లయ్య, మేడి పోచయ్య, కోట నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.



## జెడ్పిహెచ్ఎస్ హెచ్ఎంగా బాధ్యతలు తీసుకున్న రాంప్రసాద్‌కు సన్మానం

మోత్కూరు ప్రభాతవార్త:



మోత్కూరు మున్సిపాలిటీ జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రాంప్రసాద్ ఇంచార్జి హెచ్ఎంగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా వారిని స్థానిక మార్నింగ్ వాకర్స్ రన్ వారియర్స్ గ్రూప్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోత్కూరు మాజీ ఎంపీటీసీ జంగ శ్రీనివాస్, గ్రూప్ సభ్యులు వీరవల్లి ప్రవీణ్‌కుమార్, మర్రి అనిల్‌కుమార్, చేతరాసి వెంకన్న, చొల్లేటి సోమేశ్వర్, పురుగుల శ్రీను, వాసం వేదవ్యాస్, ఎండి.జమాల్, ఆవుల వెంకన్న, ఆంజనేయులు, కూరెళ్ల రవి, కూరెళ్ల ఇంద్రశేఖర్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఇంటింటి బీజేపీ విస్తృత ప్రచారం

మోటకొండూరు ప్రభాతవార్త:



మండల పరిధిలోని దిలావర్ పూర్ గ్రామంలోని బూత్ నెంబర్ 222లో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చేపట్టిన ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో ఈ 9 సంవత్సరాలలో ప్రధాని మోడీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, తెలంగాణలో బీజేపీని ఆదరించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదగాని హరిశంకర్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి పిసరి తిరుమల్‌రెడ్డి, జిల్లా ఎస్‌సి మోర్చా ఉపాధ్యక్షులు బైరపాక స్వామి, సినియర్ నాయకులు ఎర్రగొల్ల పాండు, బూత్ అధ్యక్షులు సీస సత్యనారాయణ గౌడ్, బిజెపి నియాకులు పల్లా జితేందర్‌రెడ్డి, పల్లా రమణరెడ్డి, బుషబోయిన రమేష్, గొలన శేఖర్, నుచ్చు క్రాంతికుమార్, చెక్క నరేష్, చెక్క భరత్, భీమరి సిద్ధులు, నిడిగొండ విఠల్, బుర్రి యాదగిరి, గుత్తా ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ

గుండాల ప్రభాతవార్త:



మండల కేంద్రంలో 4 రోజుల క్రితం ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న దార బిక్షం కుటుంబానికి ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మండల పార్టీ అధ్యక్షులు మరాఠీ బీరప్ప ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ రాష్ట్ర నాయకులు, గుండాల మండల ఇంచార్జి బొట్టు అబ్బయ్య, ప్రధాన కార్యదర్శి గంగాపురం రమేష్, ఉపాధ్యక్షులు బుక్క చంద్రశేఖర్, బిజేవైఎం ఆలేరు నియోజకవర్గ కో కన్వీనర్ విజయ్‌రెడ్డి, కార్యదర్శి నర్సింహ, దళిత మోర్చా అధ్యక్షులు చేడే నాగన్న, మహిళా మోర్చా అధ్యక్షురాలు మల్లేపాక పద్మ, అంబాదాస్ నాయకులు కృష్ణ, యాకన్న, పోచంపల్లి శ్రీకాంత్, దార సైదులుపాల్గొన్నారు.

## ఆత్మకూరు (ఎం) మండల పాల ఉత్పతిదారుల నూతన సంఘం ఎన్నిక

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

ఆత్మకూరు (ఎం) మండలం కోరటికల్ గ్రామంలో పాల ఉత్పత్తిదారుల సంఘం కమిటీ నూతన కార్యవర్గంను ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. అద్యక్షులుగా శ్రీరాముల భవనాబుషిని ఎన్నుకోగా డైరెక్టర్‌లుగా పెద్దిరెడ్డి సుధాలక్ష్మి, కొట్టెకోల చిన్నయాదయ్య, పన్నాల ఎల్లారెడ్డి, కొమురెల్లి మంగారెడ్డి, చుంచు మల్లయ్య, చిన్నం కైలాసం, చిన్నం ముత్యాలు, చిరబోయిన ఎల్లమ్మ, లగ్గాల శంకరయ్యలను ఎన్నుకున్నారు.

## ఆలేరులో కాషాయ జెండా ఎగురవేస్తాం

గుండాల ప్రభాతవార్త:



మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా గుండాల మండలంలోని బండకొత్తపల్లి, వస్తాకొండూర్, నూనె గూడెం గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షులు మరాటి బీరప్ప ఆధ్వర్యంలో గడప గడపకు బిజెపి కార్యక్రమంలో భాగంగా ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ 9 సంవత్సరాల పాలనలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ, డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడితే మరింత అభివృద్ధి జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మదన్ మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగాపురం రమేష్, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, బూత్ అధ్యక్షులు రామకృష్ణ, గంగాపురం నవీన్, కావటి శేఖర్, పరుశరాములు, మహిళ నాయకురాలు అండాలు, ననుబోతు రాజు, ఎరుకల శ్రీను, కప్పెర నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై బిజేపీ నేతల విస్తృతప్రచారం

మోత్కూరు ప్రభాతవార్త:



మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని నాలుగు బూతుల్లో ఆదివారం మున్సిపల్ బీజేపీ శ్రేణులు ఇంటింటికి తిరుగుతూ నరేంద్ర మోడీ పథకాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విస్తారక్ బోనం రామ్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు బయ్యని రాజు, ప్రధాన కార్యదర్శి సజ్జనం మనోహర్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పోచం సోమయ్య, పట్టణ కార్యదర్శి టంగుటూరి వెంకన్న, యువ మోర్చా జిల్లా కార్యదర్శి సొల్లేటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## -వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి

గుండాల ప్రభాతవార్త:

అర్హులైన నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఇండ్ల నిర్మాణం కొరకు రూ.5లక్షలు ఇవ్వాలని, ప్రభుత్వ బంచరాయి, పోరంబోకు భూములను పేదలకు పంచాలని ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో జూలై 3న యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే మహా ధర్నాలో అధిక సంఖ్యలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి పిలుపునిచ్చారు. గుండాల రెవెన్యూ శివారు సర్వే నెం.168లో ప్రభుత్వ భూమిని సేద్యం చేస్తున్న పేదల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.. ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇస్తామని చెప్పి, ఇప్పటి వరకు గుండాల మండలంలో ఏ ఒక్కరికీ ఇచ్చిన పాపాన పోలేదని, మోడీ ప్రభుత్వ విధానాలతో నిత్యావసర వస్తువుల ధరలు సామాన్య పేదలకు అందనంత ఎత్తుకు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్లులేని నిరుపేదలకు ఇండ్లు, పేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇండ్లు, ఇండ్ల స్థలాల సాధన కోసం, ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు



జరిగే మహా ధర్నాలో కూలీలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు, చాగంటి కుమార్, అన్నేపర్తి యాదగిరి, శోభ, మల్లేష్, భాగ్యమ్మ, సుగుణ, పాండమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వేములకొండను మండలంగా ప్రకటించకుంటే ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటిని ముట్టడిస్తాం

వలిగొండ ప్రభాతవార్త:

వలిగొండ మండలంలోని వేములకొండ గ్రామాన్ని మండలంగా ప్రకటించకుంటే ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటిని ముట్టడిస్తామని మండల సాధన కమిటీ సభ్యులు, గ్రామస్తులు డిమాండ్ హెచ్చరించారు. ఆదివారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో పలువురు మాట్లాడుతూ.. అన్ని వసతులు, లింక్ రోడ్లు, ప్రభుత్వ భూమి అన్ని ఉన్నా ప్రభుత్వ స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి మండల ఏర్పాటుకు పూనుకోవడంలేదని మండిపడ్డారు. త్వరలో ప్రభుత్వం స్పందించకుంటే వలిగొండ మండల కేంద్రంలో ధర్నా, రాస్తారోకో చేయడం జరుగుతుందని, అంతే కాకుండా ఇందిరా పార్క్ వద్ద కూడా ధర్నా చేపడతామని, లేని యెడల ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడిస్తామని అన్నారు, ప్రభుత్వ నిర్లక్ష్యాదోరని వీడి మత్స్యగిరి లక్ష్మీనర్సింహ స్వామి దేవస్థానం పేరు మీదనైనా మండలంగా ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలగందుల అంజయ్య, కేసిరెడ్డి జనార్ధన్‌రేడ్డి, ఎంపీటీసీ ఎస్.రాంరెడ్డి, పలుసం అండాలు, మండల కోఆప్షన్ సభ్యులు ఎస్‌కే.రసూల్, సర్పంచులు



బోడ లక్ష్మమ్మ బాలయ్య, కొత్త నర్సింహ, ఉప్పల్‌రెడ్డి, అంజిరెడ్డి, కీసర్ల పేద్ర సత్తిరెడ్డ, అఖిలపక్ష నాయకులు ఎలగందుల కృష్ణ, ఆకుల వెంకన్న, కొత్త వెంకటేశం, బోడ సదర్శన్, కావటి మచ్చగిరి, మండల సాధన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పోచం సోమయ్య

మోత్కూరు ప్రభాతవార్త:



ఆదివారం యాదగిరిగుట్టలో శుభం గార్డెన్‌లో యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శిగా పోచం సోమయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకొని అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మచ్చ ప్రభాకర్ రావు చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ.. భవిష్యత్తులో పద్మశాలి సమాజాన్ని ఐక్యతకు కృషి చేస్తూ రాజ్యాధికారంలో తమ వాటా కోసం వివిధ రాజకీయ పార్టీలపై ఒత్తిడి తీసుకొస్తానని హామీ ఇచ్చారు. తమ నియామకానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్లుకి ఉపాధ్యక్షులు కూరపాటి రాములు, పోచం కన్నయ్య, గుండు ప్రసాద్, వివిధ మండల అధ్యక్ష కార్యదర్శులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసే వరకు పోరాటం కొనసాగుతుంది

వలిగొండ ప్రభాతవార్త:



రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని రెడ్డి కార్పొరేషన్ సంఘం మండల అధ్యక్షుడు గూడూరు జంగారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పులిగిల్ల గ్రామంలో రెడ్డి సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు పైళ్ల మల్లారెడ్డి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జంగారెడ్డి మాట్లాడుతూ.. రెడ్ల సామాజిక వర్గంలో ఎంతోమంది నిరుపేదలు ఉన్నారని, వారికి రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. ప్రభుత్వం పేద రెడ్లను ఆదుకునేందుకు రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, రిజర్వేషన్లు అమలు చేయాలని అన్నారు. అనంతరం పులిగిల్ల గ్రామం రెడ్డి సంఘం సభ్యత నమోదు పుస్తకాలను మండల అధ్యక్షుడికి అందజేయడం జరిగింది. ఈ సమావేశంలో రెడ్డి సంఘం మండల నాయకులు మెట్టు కొండల్‌రెడ్డి, సోలిపురం సత్యనారాయణరెడ్డి, పకీరు మోహన్‌రెడ్డి, సోలిపురం సంజీవరెడ్డి, వాకిటి వెంకటరెడ్డి, కొలను రామిరెడ్డి, జకిడి చంద్రరెడ్డి, బొబ్బల కృష్ణారెడ్డి, ఎడ్ల మల్లారెడ్డి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ మీర్ పేట్ ఆధ్వర్యంలో డాక్టర్స్‌డే

తుర్కపల్లి ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ మీర్ పేట్ ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కృష్ణయ్యను, డాక్టర్లను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాంధీహాస్పిటల్ ప్రొఫెసర్, హెచ్ఓడి, నేత నరసింహారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, తుర్కపల్లి మండల గ్రామీణ వైద్యులు సంఘం అధ్యక్షుడు పెండెం రవి, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం గురు పౌర్ణమి వేడుకలు విశేషంగా ప్రత్యేక పూజలతో జరగనున్నాయి. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతాయి. ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 వరకు పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సోమవారం ఉదయం 8 గంటలకు శ్రీ షిరిడి సాయిబాబా వారికి విశేష పంచామృత అభిషేకాలు, అలంకరణలు, అష్టోత్తర పూజలు, తీర్థ పూజ, మంత్రపుష్పం, మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వచనం చిన్నారులకు నోటు పుస్తకాలు పలకల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయి. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి పూజలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేక పూలమాలలు, పచ్చని తోరణాలతో అలంకరించారు. దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

## వీరారెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఎన్నిక

తుర్కపల్లి ప్రభాతవార్త:



మండలంలోని వీరారెడ్డి పల్లి కాంగ్రెస్ గ్రామశాఖ ఎన్నికను ఆదివారం ఏకగ్రీవంగా నిర్వహించారు. నూతన గ్రామ శాఖ అధ్యక్షునిగా పార్వతీ బిక్షపతి, గ్రామ బీసీ సెల్ అధ్యక్షునిగా తాటికొండ వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా పిడిశెట్టి వేమరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నాగార్జున, ఉపాధ్యక్షుడిగా చింతకింది నరసింహులు, ఆలకుంట రవి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా అక్కారం ప్రణయ్‌రాజ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, తుర్కపల్లి మండల బీసీ సెల్ అధ్యక్షుడు రామగోని వెంకటేష్ గౌడ్, నాయకులు ఆకుల రాజు, మండల యూత్ నాయకులు గుర్రాల కనకరాజు, గుర్రాల లక్ష్మీనారాయణ, బరిగ వీరయ్య, బరిగే మహేందర్, రామగోని మహేష్, బరిగే కనకయ్య, రాజలింగం, కొంతం మహేందర్, పిడిశెట్టి బాలయ్య, జహంగీర్, బేతాళ శివ, అక్కారం ఉదయ్, ఆలకుంట అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట మున్సిపల్ చైర్మన్ భర్తను కలిసిన రాజాపేట వాసులు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట పట్టణ కేంద్రానికి చెందిన పలువురు ప్రముఖులు ఆదివారం సిద్దిపేట మున్సిపల్ చైర్మన్ భర్త రాజనర్సును కలిశారు. యాదాద్రి శ్రీ స్వామివారి అభిషేక లడ్డూ ప్రసాదం అందజేశారు. ప్రముఖ న్యాయవాది పెంట రమేష్, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు సందిల భాస్కర్ గౌడ్, రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేష్, ఎర్రగోకుల జశ్వంత్; జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు వరం

తుర్కపల్లి ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు వరమని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండలం రాంపురం తండాకి చెందిన పానుగోతు బుజ్జికి రూ.56,500, రుస్తాపూర్ గ్రామానికి చెందిన జిన్న కళ్యాణికి రూ.22,500 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి, మాజీ ఎంపీటీసీ బద్దు నాయక్, గ్రామశాఖ అధ్యక్షులు వంకరి ప్రసాద్, మండల నాయకులు సవిరెడ్డి భూపాల్‌రెడ్డి, జిన్న మురళి, వంకరి రమేష్, ఉపసర్పంచ్ హచ్చు, సంతోష్‌నాయక్, వీరు నాయక్, వెంకటేష్, కిషన్, శంకర్‌నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు



**పేదలకు వరం తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్**

**134 వైద్య పరీక్షలు ఉచితం**

**మంత్రి జగదీశ్వర్‌రెడ్డి**

**ప్రభాతవార్త, సూర్యాపేట :** పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచనల నుండి పుట్టిందే తెలంగాణ డయాగ్నోస్టిక్స్ హబ్ అని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. స్థానిక మెడికల్ కళాశాల ఆసుపత్రిలో ఆదివారం డయాగ్నొస్టిక్ హబ్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. వైద్య రంగంలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిందన్నారు. ప్రభుత్వ చర్యల ఫలితంగా వైద్యరంగంలో తెలంగాణలో నెంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. చిన్న చిన్న పరీక్షలకు పల్లెల నుండి పట్టణాలకు ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్లకు వెళ్లి డబ్బులు వృధా చేసుకోకుండా ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి టి డయాగ్నొస్టిక్ హబ్ సౌకర్యాన్ని ప్రజలకు కల్పించినందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కేంద్రాల్లో 134 వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మహిళలు బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్ల బారిన పడుతుండడంతో గుర్తించిన ప్రభుత్వం మమోగ్రఫీ టెస్టులను కూడా టి డయాగ్నొస్టిక్ హబ్‌లలో అందుబాటులోకి తెచ్చారన్నారు. ఎలాంటి సందేహాలున్నా గ్రామాలు, పట్టణాల్లో ఉండే ఆశా వర్కర్లను సంప్రదించి మమొగ్రఫీ స్రీ ౖనింగ్ టెస్టలను చేయించుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్యులు డయాగ్నొస్టిక్ హబ్ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు జిల్లా కేంద్రానికి రాకుండానే డయాగ్నొస్టిక్ సేవలను వినియోగించుకోవచ్చన్నారు. అందుబాటులో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో శాంపిల్స్ సరిపోతాయన్నారు. శాంపిల్స్‌ను జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన టి డయాగ్నొస్టిక్ అత్యాధునిక ల్యాబ్‌కు తీసుకువచ్చి పరీక్షలు నిర్వహించిన అనంతర ం రిపోర్టులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపనున్నట్లు తెలిపారు. అనారోగ్య సమస్యలను రిపోర్టుల ఆధారంగా తెలుసుకోవచ్చన్నారు. ప్రజలంతా ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు.

## అర్హులైన లబ్ధిదారుల స్థలాల క్రమబద్ధీకరణ పారదర్శకంగా చేపట్టాలి: జిల్లా కలెక్టర్





**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తహశీల్దార్లతో నిర్వహించిన సమావేశంలో జీవో 58,59 పై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 31, 2023 వరకు జీవో 58 కింద వచ్చిన 4581 దరఖాస్తులు జీవో 59 కింద వచ్చిన 6039 దరఖాస్తులు మొత్తం కలిపి 10620 దరఖాస్తులను తహశీల్దార్‌లు ఆన్‌లైన్ మొబైల్ యాప్ ద్వారా లాగిన్ ఐ.డి. ఏర్పాటు చేసుకొని క్షేత్రస్థాయిలో పర్యటించి అర్హులు, అనర్హుల వివరాలను యాప్‌లో నమోదు చేసుకోవాలని కోరారు.

జీవో 58 కింద దేవరకొండ రెవన్యూ డివిజన్ సంబంధించి 732 దరఖాస్తులు రాగా పి.ఏ.పల్లి 16, గుండ్లపల్లి 1, గుర్రంపోడ్ 1, దేవరకొండ 461,చందంపేట 2, చింతపల్లి 28, కొండమల్లేపల్లి 216, నేరేడు గొమ్ము 1, నాంపల్లి 6, మర్రిగూడ నిల్ దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. మిర్యాలగూడ డివిజన్‌కు సంబంధించిన 2103 దరఖాస్తులు రాగా తిరుమలగిరిసాగర్ 2, పెద్దవూర 943, దామరచర్ల 23, త్రిపురారం 14, అనుముల 128, నిడమనూరు 14, మిర్యాలగూడ 969, అడవిదేవులపల్లి 8, మాడుగులపల్లి నిల్, వేములపల్లి 2 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. నల్లగొండ రెవన్యూ డివిజన్‌కు సబంధించి మొత్తం 1746 దరఖాస్తులు రాగా నకిరేకల్ 52, కేతేపల్లి నిల్, గట్టుప్పల్ నిల్, నల్లగొండ 1436, చిట్యాల 47, కట్టంగూర్ 30, శాలిగౌరారం2, తిప్పర్తి 5, కనగల్ 32, నార్కట్‌పల్లి, చండూర్ 16, మునుగోడు 90 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. జీ.ఓ 59 కింద దేవరకొండ రెవిన్యూ డివిజన్ సంబంధించి మొత్తం 242 రాగా పి.ఏ.పల్లి 7, గుండ్లపల్లి 2, గుర్రంపోడ్ నిల్, దేవరకొండ 45, చందంపేట 3, చింతపల్లి 18, కొండమల్లేపల్లి127, నేరేడుగొమ్ము 1, నాంపల్లి 38, మర్రిగూడ 1 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

మిర్యాలగూడ డివిజన్‌కు సంబంధించిన 4963 దరఖాస్తులు రాగా తిరుమలగిరిసాగర్ 4, పెద్దవూర 1388, దామరచర్ల 43, త్రిపురారం 17, అనుముల 45, నిడమనూరు 21, మిర్యాలగూడ 3425, అడవిదేవులపల్లి 8, మాడుగులపల్లి 2, వేములపల్లి 10 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. నల్లగొండ రెవిన్యూ డివిజన్‌కు సబంధించి మొత్తం 834 దరఖాస్తులు రాగా నకిరేకల్ 36, కేతేపల్లి 2, గట్టుప్పల్ నిల్, నల్లగొండ 521, చిట్యాల 76, కట్టంగూర్ 28, శాలిగౌరారం 7, తిప్పర్తి 4, కనగల్ 28, నార్కట్‌పల్లి 37, చండూర్ 12, మునుగోడు 83 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. జిల్లాలో గతంలో సాంఘిక సంక్షేమ శాఖచే భూసేకరణ జరిగి ఇండ్ల పట్టాలు ఇచ్చిన, ఇవ్వని ఖాళీ స్థలాలకు వెంటనే పట్టాలు జారీకి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో దేవరకొండ ఆర్డీవో గోపిరామ్‌నాయక్, మిర్యాలగూడ, నల్లగొండ (ఇంచార్జి) ఆర్డీఓ చెన్నయ్య, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## కిరాణా షాపులు కేసిఆర్ ప్రభుత్వంలో బెల్ట్‌షాపులుగా మారిపోయే

-తొమ్మిదేళ్ళు గడుస్తున్నా గంధమల్ల ప్రాజెక్టు పూర్తికాలే

-పేరుకే అధికార పార్టీ ఎమ్మెల్యే .. అభివృద్ధిలో మాత్రం శూన్యం

-దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**బొమ్మలరామారం, ప్రభాతవార్త :** కేసిఆర్ ప్రభుత్వంలో గ్రామాలలో ఉన్న కిరాణా షాపుల్లో కిరాణా షాపులుగా పోయి బెల్ట్‌షాపులుగా మారాయని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. శనివారం రాత్రి మండలంలోని చౌదర్పల్లి గ్రామంలో ఇంటింటా బిజేపీ కార్యక్రమంలో భాగంగా జెండా ఆవిష్కరణ ఆవిష్కరించారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన రఘునందన్‌రావును గ్రామ బిజెపీ నాయకులు ఆయనను డప్పులతో బాణా సంచాల నడుమ ఘనంగా స్వాగతం పలికారు. దారి మధ్యలో దళితుల వాడలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేశారు. చౌరస్తాలో ఉన్న గాందీ మహాత్మునికి ఆయన పూలమాల వేశారు. అనంతరం జెండా ఆవిష్కరించి సభలో మాట్లాడుతూ .. హైద్రాబాద్‌కు కుత పెట్టులో ఉన్న బొమ్మలరామారం మండలం అభివృద్ధిలో మాత్రం ఆమడ దూరంలో ఉందని అన్నారు. కేసిఆర్ ప్రభుత్వం గ్రామాలను పట్టించుకోవడం లేదని ఆయన ప్రభుత్వంలో ఉన్న ఈ ఎమ్మెల్యే సునీతామహేందర్‌రెడ్డి 5 టీఎంసీల సామర్థ్యం కలిగిన గంధమల్ల ప్రాజెన్టను ఇప్పటి వరకు పూర్తి చేసుకోకపోవడం ఎమ్మెల్యేగా విఫలమైందనే చెప్పాలని ఎద్దేవా చేశారు. బిజేపీ ఎమ్మెల్యే గెలిచి నా నియోజకవర్గంలో కొండపోచమ్మ ప్రాజెక్టును పూర్తి చేసే విధంగా కొట్లాడినని ఆయన అన్నారు. మండలంలో గ్రామాలలో సరైన రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మండలం నుండి చౌదరిపల్లికి వస్తుంటే రోడ్డు ఎంతో ఇబ్బందిగా ఉందని, ఇదే ప్రాంతం నుండి జడ్పీటీసీగా పోటీ చేసి గెలుపొందిన జిల్లా జడ్పీచైర్మన్ రోడ్డు వేయిస్తానని వాగ్దానం చేసి ఇప్పటి వరకు రోడ్డు వేయించకపోవడం విడ్డూరమన్నారు. మండలంలో ఒక్క డబుల్‌బెడ్‌రూం కూడా ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందని, పక్కనే ఉన్న గజ్వేల్ నియోజకవర్గంలో కేసిఆర్ ఎంత అభివృద్ధి చేసుకుండో బొమ్మలరామారం మండలానికి కూడా అంతే అభివృద్ధి చేయాలని,డబుల్ రోడ్లు వేయాలని డిమాండ్ చేశారు. రానున్నది బిజేపీ ప్రభుత్వమేనని ఆయన జోష్యం చెప్పారు. ఎన్నికల ముందు కంటే అసెంబ్లీ పెడితే బొమ్మలరామారం సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ బిజేపీ నాయకులు పడాల శ్రీనివాస్, నాగినేనిపల్లి ఎంపిటీసీ పక్కీర్ రాజేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జగ్గాల ఆనంద్‌గౌడ్, సీనియర్ నాయకులు రంగా రామాగౌడ్, బాలకృష్ణారెడ్డి, విక్రాంత్‌రెడ్డి, రాజుగౌడ్, గణేష్, మాధవరెడ్డి, మహేష్, సురేష్, చారి, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.





## డోర్నకల్..మిర్యాలగూడకు

# కొత్త రైలు మార్గం

రైలు నిలుపుదలకు ప్రత్యేక చొరవ

-మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌ను సందర్శించిన ఎంపి



ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**మిర్యాలగూడ రూరల్, జూలై 2 ప్రభాతవార్త :** రైల్వేశాఖకు తాను ప్రతిపాదించిన ప్రాజెక్టులన్ని కేంద్ర ప్రభుత్వం అమోదించిందని నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. అదివారం మిర్యాలగూడ రైల్వేస్టేషన్‌ను సందర్శించి మౌళిక సదుపాయాలు పరిశీలించిన అనంతరం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డోర్నకల్, నెలకొండపల్లి, కోదాడ, హుజూర్‌నగర్, దామరచర్ల, మిర్యాలగూడ రైలు మార్గానికి రైల్వేశాఖ సూత్రపాయంగా అంగీకరించిందన్నారు. సర్వే, సమగ్ర ప్రాజెక్ట్ నివేదికకు రైల్వేశాఖ 3కోట్ల రూపాయకులు మంజూరు చేసిందన్నారు. జగ్గయ్యపేట వయా జాన్‌పహాడ్, దామరచర్ల, మిర్యాలగూడ రైల్వే డబుల్‌లైన్ చేయనున్నారన్నారు. పాసింజర్ రైలు నిడిపే ప్రతిపాదన పరిశీలినలో ఉందన్నారు. మేళ్లచెర్వు నుండి హుజూర్‌నగర్, విష్ణుపురం, మిర్యాలగూడ వరకు పాసింజర్ షటిల్ ట్రైన్ ప్రతిపాదన ఒప్పుకున్నారన్నారు. భారతీయ రైల్వేలో నల్లగొండ నియోజకవర్గం గుండా రాకపోకలు కొనసాగేలా మరిన్ని రైళ్ల కోసం ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. రైల్వే ప్రాజెక్టుల విషయంలో పలుసార్లు రైల్వేశాఖ మంత్రి వైష్ణవిఅశ్విన్‌ను కలిసి చర్చించి ప్రతిపాదించినట్లు తెలిపారు. మిర్యాలగూడ రైల్వే స్టేషన్ మెరుగైన సౌకర్యాలు ప్రయాణికులకు కల్పించేందుకు నివేదిక అందిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య, నల్లగొండ డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ మున్సిపల్‌ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్), బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్, నాయకులు కోట శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

